వైకల్యం చదువుకు అడ్డుకాదు...చేయూతనిచ్చిన ప్రతి చేతిలోనూ...
రేపటి తరాన్ని నడిపించే ఆత్మవిశ్వాసం కనిపిస్తుంది ఎమ్మెల్యే జారే





TGTEL/26/A2635

వాస్తవాలు పలుకు

# DD9 వార్త

తెలుగు దినపత్రిక






హైదరాబాద్ | సంపుటి: 02 | సంచిక: 63 | 16-07-2026 గురువారం | పేజీలు: 08 | వెల: 3/-




## సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

- సింగరేణికి నైనీ కోల్ బ్లాక్
- తాడిచెర్ల-2 బ్లాక్ కూడా కేటాయింపు
- బొగ్గు ఉత్పత్తి పెంచాలని సూచన
- నైనీలో 35 ఏళ్లకు సరిపడా నిల్వలు
- రూ.75 వేల కోట్ల ఆదాయం అంచనా

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

సింగరేణికి మరో రెండు కీలక బొగ్గు బ్లాక్‌లు దక్కనున్నాయి. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌తో పాటు తాడిచెర్ల2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికి కేటాయిస్తున్నట్లు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయం సంస్థ భవిష్యత్తుకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు.
ఢిల్లీలో మంగళవారం మాట్లాడిన కిషన్ రెడ్డి సింగరేణికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కేలా కేంద్రం చొరవ తీసుకుందని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు బ్లాక్‌ల వేలంలోనూ సింగరేణి పాల్గొనేలా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో మరో 35 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని కిషన్‌రెడ్డి చెప్పారు. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. తెలంగాణలో లక్షలాది కుటుంబాల జీవనాధారం మిగతా 3లో..

# తెలంగాణ ఐటీ రంగంలో సరికొత్త సంచలనం

## 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో అమెజాన్ డేటా సెంటర్

- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన
- రాష్ట్రంలో రూ.60,000 కోట్ల భారీ పెట్టుబడి!
- రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద ఐటీ పెట్టుబడిగా రికార్డు
- పన్నెండేళ్లలో రూ.60 వేల కోట్ల వ్యయంతో అమెజాన్ విస్తరణ
- డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ అంతర్జాతీయ గుర్తింపు
- అమెజాన్ సంస్థకు 300 ఎకరాల భూ కేటాయింపు
- లక్ష్యాల దిశగా తెలంగాణ ఆర్థిక ప్రస్థానం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధిస్తామన్న సీఎం
- పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా శరవేగంగా అనుమతులు
- రూ.125 కోట్ల రాయితీలతో అమెజాన్‌కు ప్రభుత్వం ప్రోత్సాహం

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, ఐటీ రంగంలో సరికొత్త శకం మొదలైంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం 'అమెజాన్ వెబ్ సర్వీసెస్' తన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సరికొత్త డేటా సెంటర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట పరిధిలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఈ అమెజాన్ డేటా సెంటర్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం వైభవంగా భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ చారిత్రాత్మక పారిశ్రామిక ఘట్టంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు పలువురు మంత్రులు, మిగతా 2లో..



# 90 టీఎంసీలకు అనుమతులే లక్ష్యం

- పాలమూరు ప్రాజెక్టుపై త్వరలో శుభవార్త.
- 90 టీఎంసీలకు అనుమతుల కోసం ప్రయత్నాలు.
- డిండి ప్రాజెక్టుపైనా చర్చలు కొనసాగుతున్నాయి.
- అమర రాజా కొత్త ప్లాంట్‌ను ప్రారంభించిన సీఎం.
- పాలమూరు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్న రేవంత్.
- స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని సూచన.
- ఈవీ రంగంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్ష.
- అమర రాజా ప్రపంచ స్థాయి సంస్థగా ప్రశంసలు.
- చైనాతో పోటీ పడే సంస్థగా కొనియాడిన సీఎం.
- పరిశ్రమలు–సాగునీటితో పాలమూరు రూపురేఖలు మారతాయని వెల్లడి.

**మహబూబ్‌నగర్, (డిడి9 వార్త):**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి త్వరలోనే శుభవార్త వినిపిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రాజెక్టు కింద 90 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను ఒప్పించి అవసరమైన అనుమతులు సాధించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీల నీటి కేటాయింపుల అంశంపైనా సంప్రదింపులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.
మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా గ్రూప్ ఏర్పాటు చేసిన కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ (సీక్యూఫీ) తయారీ యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో సీఎం మాట్లాడారు. కృష్ణా పరివాహక ప్రాంతంలోని డిండి, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, మిగతా 2లో..



## తెలంగాణలో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

- షాబాద్ ఘటనపై ఆందోళన.. పోక్సో కేసులకు నిర్ణీత గడువులో విచారణ పూర్తి చేయాలని విజ్ఞప్తి
- సీఎం రేవంత్‌రెడ్డికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ.
- తెలంగాణలో పోక్సో చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని విజ్ఞప్తి.
- షాబాద్ హత్యల ఘటనను ప్రస్తావించిన పవన్.
- పోక్సో కేసులకు నిర్ణీత గడువు విధించాలని సూచన.
- బాధితుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్.
- సాక్ష్యాధారాలు మాయం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు కోరిన పవన్.
- షాబాద్ ఘటనలో పోలీసుల వైఫల్యంపై విమర్శలు.
- పోక్సో కేసు ఉన్న నిందితుడికి బెయిల్ రావడం ఆందోళనకరమని వ్యాఖ్య.
- పిల్లల భద్రతకు ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచన.
- పోక్సో కేసులకు ప్రాధాన్యం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని గుర్తుచేసిన పవన్.



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణలో చిన్నారులపై లైంగిక నేరాల నివారణకు పోక్సో (POCSO) చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఇటీవల సంచలనం సృష్టించిన షాబాద్ హత్యల ఘటనను ప్రస్తావిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు మిగతా 2లో..

## వరంగల్ ఎయిర్‌పోర్టు క్రెడిట్ మోదీదే.. రేవంత్‌కు కాదన్న రామచందర్‌రావు

- 2028 నాటికి వరంగల్ ఎయిర్‌పోర్టు పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యం.
- ఆ ప్రాజెక్టు క్రెడిట్ తీసుకునేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఆరోపణ.
- వరంగల్ ఎయిర్‌పోర్టుకు బాట వేసింది మోదీ ప్రభుత్వమేనని వ్యాఖ్య.
- ఉడాన్ పథకంలో భాగంగా వరంగల్‌కు ఆమోదం లభించిందన్న భాజపా.
- భూసేకరణ ఆలస్యం వల్లే నిర్మాణం జాప్యమైందని వెల్లడి.
- 2011లోనే రైట్స్ నివేదికలో వరంగల్‌కు అవకాశం ఉన్నట్లు గుర్తింపు.
- దేశవ్యాప్తంగా 88 కొత్త ఎయిర్‌పోర్టులకు కేంద్రం ఆమోదం తెలిపిందని వివరాలు.
- రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్న రామచందర్‌రావు.



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

వరంగల్ ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని 2028 నాటికి పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మిగతా 2లో..

## సోనమ్ వాంగ్‌చుక్ ప్రాణాలకు ముప్పు

- 17వ రోజుకు చేరిన నిరాహార దీక్ష
- కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు
- జంతర్‌మంతర్ వద్ద క్షీణిస్తున్న ఆరోగ్యం
- సోనమ్ నిరసనపై ఢిల్లీ హైకోర్టులో అత్యవసర పిల్
- రెండు రోజుల్లోనే ప్రాణాపాయం పొంచి ఉందన్న పిటిషనర్
- తక్షణమే వైద్య సాయం అందించాలని కోర్టుకు విజ్ఞప్తి
- దీక్ష ప్రారంభమైనప్పటి నుంచి 8 కిలోల బరువు తగ్గిన వాంగ్‌చుక్
- రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోవడంపై ఆందోళన

**న్యూఢిల్లీ, (డిడి9 వార్త):**

దేశ రాజధాని ఢిల్లీలో ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. జూన్ 28 నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వేదికగా ఆయన ఒంటరి పోరాటం చేస్తున్నారు. లడఖ్ పర్యావరణ పరిరక్షణతో పాటు తాను లేవనెత్తిన పలు కీలక డిమాండ్లపై ప్రభుత్వాలు మిగతా 2లో..



## చిన్న రైస్ మిల్లర్లను వేధించడం అన్యాయం

- ప్రభుత్వం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ఇవ్వాలి
- రైతులతో పాటు చిన్న రైస్ మిల్లర్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శ.
- పెద్ద రైస్ మిల్లర్లకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆరోపణ.
- చిన్న మిల్లర్లపై కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన.
- వేల కోట్ల సీఎంఆర్ బకాయిలు ఉన్న పెద్ద మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.
- చిన్న రైస్ మిల్లర్లకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి.

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుండగా, మరోవైపు చిన్న రైస్ మిల్లర్లను కూడా వేధిస్తోందని విమర్శలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్న పెద్ద రైస్ మిల్లర్లను వదిలిపెట్టి, లక్షల రూపాయల లెవీ బకాయిలు ఉన్న చిన్న రైస్ మిల్లర్లపై కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) బకాయిలు ఎగ్గొట్టి ప్రభుత్వాన్ని మిగతా 2లో..



## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గడువు పొడిగింపు

- ఆగస్టు 3 వరకు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ కొనసాగనున్నట్లు ప్రకటన.
- ఆగస్టు 10న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయనున్న ఈసీఐ.
- ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ.
- అక్టోబర్ 8లోపు అభ్యంతరాలపై విచారణ పూర్తి చేయాలని ఆదేశాలు.
- తుది జాబితా విడుదలకు ముందుగా అన్ని అభ్యంతరాల పరిష్కారంపై దృష్టి.
- కొత్త ఓటర్ల నమోదుతో పాటు వివరాల సవరణకు అదనపు సమయం.
- చిరునామా మార్పు, పేర్ల సవరణ, తొలగింపులకు అవకాశం.




**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (Special Intensive Revision - SIR) కార్యక్రమానికి సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం మిగతా 2లో..

## తెలంగాణ ఐటీ రంగంలో సరికొత్త సంచలనం

**మొదటిపేజీ తరువాయి**

స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఐటీ రంగ చరిత్రలోనే ఒక మైలు రాయిగా నిలిచిపోతుందని ప్రభుత్వ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అమెజాన్ సంస్థ రాబోయే పన్నెండేళ్ల (12 ఏళ్లు) వ్యవధిలో క్రమంగా తన వ్యాపార సామర్థ్యాన్ని విస్తరిస్తూ.. ఏకంగా రూ.60,000 కోట్ల భారీ పెట్టుబడులను తెలంగాణలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇంత భారీ ఎత్తున ఒకే సాంకేతిక సంస్థ రాష్ట్రానికి రావడం తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత ఎత్తుకు తీసుకువెళ్లిందని, భవిష్యత్తులో ఈ భారీ పెట్టుబడి వల్ల రాష్ట్ర జీడీపీ గణనీయంగా పెరగనుందని అధికారులు వెల్లడించారు.

అమెజాన్ డేటా సెంటర్ ప్రాజెక్ట్ అత్యంత వేగంగా కార్యరూపం దాల్చడానికి సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఈ భారీ ప్రాజెక్ట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం రెండు వేర్వేరు ప్రాంతాల్లో మొత్తం 300 ఎకరాల భూమిని కేటాయించింది. ఇందులో భాగంగా భారత్ ఫ్యూచర్ సిటీలో ఏకంగా 202 ఎకరాల స్థలాన్ని, అలాగే చందన్‌వెల్లి పారిశ్రామిక ప్రాంతంలో మరో 98 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇప్పటికే అమెజాన్ సంస్థకు అధికారికంగా అప్పగించింది. ఈ కేటాయింపులతో హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా (హబ్) గుర్తింపు పొందింది.

భూమిపూజ అనంతరం ఏర్పాటు చేసిన భారీ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న మరిన్ని పెద్ద కంపెనీలను, పెట్టుబడులను సాదరంగా ఆహ్వానిస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్ సమీపంలో నిర్మిస్తున్న ఈ ఫ్యూచర్ సిటీని ప్రపంచంలోనే అత్యంత అధునాతన సాంకేతిక హరిత నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తమ ప్రభుత్వ ఆర్థిక వ్యూహాల్లో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మైలురాయిని, అదేవిధంగా 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశ మొత్తం జీడీపీలో తెలంగాణ వాటా కనీసం 10 శాతం ఉండేలా ప్రణాళికలు రూపొందించామన్నారు.

రాష్ట్రానికి తరలివచ్చే అంతర్జాతీయ పరిశ్రమలు, ఐటీ కంపెనీలకు ప్రభుత్వం ఎర్రతివాచీ పరుస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎక్కడా ఎలాంటి జాప్యం లేకుండా పూర్తిగా పారదర్శకంగా ఒకే ఒక్క పద్ధతి ద్వారా (సింగిల్ విండో సిస్టమ్) అన్ని రకాల పారిశ్రామిక అనుమతులను కేవలం రోజుల్లోనే మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలోనే అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటును ప్రోత్సహిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుమారు రూ.125 కోట్ల విలువైన పన్ను రాయితీలు, మౌలిక వసతుల ప్రోత్సాహకాలను కూడా అందించామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలు పారిశ్రామికవేత్తల్లో గొప్ప నమ్మకాన్ని నింపాయన్నారు.

ఫ్యూచర్ సిటీలో అమెజాన్ నిర్మిస్తున్న ఈ నూతన కేంద్రం కేవలం సాధారణ కార్యాలయం కాదని, ఇది దేశంలోనే అత్యంత భారీ వైశాల్యం గల 'హైపర్ స్కేల్ డేటా సెంటర్'గా అవతరించనుందని నిపుణులు తెలిపారు. గ్లోబల్ క్లౌడ్ కంప్యూటింగ్ సేవలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా అమెజాన్ సంస్థ నిర్మిస్తున్న రెండవ క్లౌడ్ రీజియన్ కేంద్రాలలో ఇది రెండవది కావడం విశేషం. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, రక్షణ వలయాలు, నిరంతర విద్యుత్ సరఫరాతో కందుకూరు మండలం పరిధిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా ముందుకు సాగనున్నాయి.

ఈ భారీ అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు వల్ల కేవలం సాంకేతిక రంగంలోనే కాకుండా రాష్ట్రంలో ఉన్న స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు, నెట్‌వర్క్ నిపుణులకు, సాంకేతిక సిబ్బందికి నేరుగా ఐటీ కొలువులు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. దీనితో పాటు ఫ్యాక్టరీ నిర్మాణం, భద్రత, రవాణా మరియు స్థానిక సేవా రంగాలలో పరోక్షంగా మరికొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తద్వారా ఈ ప్రాంతం ఆర్థికంగా ఎంతో బలోపేతం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

ఈ కార్యక్రమంలో ఐటీ మరియు పారిశ్రామిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. అత్యాధునిక 'ఎక్స్‌క్లూజివ్ డేటా సెంటర్ పార్క్' ఏర్పాటుకు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలు ప్రపంచంలోనే అత్యంత అనువైనవని తమ ప్రభుత్వం నిరూపించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో వేగంగా పరుగులు తీస్తోందని కొనియాడారు. అమెజాన్ సంస్థ తమ ప్రతిపాదనను తెచ్చిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం భూమి కేటాయించామని చెప్పారు. తమ ప్రభుత్వం 2047 విజన్ డాక్యుమెంట్‌కు కట్టుబడి పని చేస్తోందని, రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీకి మరిన్ని పెద్ద గ్లోబల్ కంపెనీలను తీసుకువచ్చి రాష్ట్ర యువత భవిష్యత్తును తీర్చిదిద్దుతామని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

## చిన్న రైస్ మిల్లర్లను వేధించడం అన్యాయం

**మొదటిపేజీ తరువాయి**



మోసం చేస్తున్న పెద్ద రైస్ మిల్లర్ల నుంచి వెంటనే బకాయిలు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో చిన్న రైస్ మిల్లర్లకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) అవకాశం కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కిష్టాపూర్ గ్రామంలో గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

**బాన్సువాడ, జూలై 15(డిడి9 వార్త):**

బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పశుపోషకులు తమ గొర్రెలు, మేకలకు ఉచితంగా టీకాలు వేయించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. మానెవ్వ గంగొండ ఉపసర్పంచ్ హెచ్. కృష్ణ పాల్గొని పశుపోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పశువులకు తప్పనిసరిగా పీపీఆర్ టీకాలు వేయించి వ్యాధుల నుంచి రక్షించుకోవాలని సూచించారు.

పశువైద్య శాఖ సిబ్బంది టీకాల ప్రాధాన్యతను వివరించి, పశువుల ఆరోగ్య సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు.



# 90 టీఎంసీలకు అనుమతులే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

కోయిల్‌సాగర్, ఆర్డీఎస్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు వాటి సమస్యల పరిష్కారానికి పొరుగు రాష్ట్రంతో చర్చలు కొనసాగిస్తున్నామని చెప్పారు. అన్ని అనుమతులు సాధించి మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేసి ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

విద్య, నీటిపారుదల, పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం పేర్కొన్నారు. జిల్లాలో ట్రిపుల్ ఐటీ, ఇంజినీరింగ్ కళాశాలలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, ప్రతి నియోజకవర్గానికి అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. *తెలంగాణ రైజింగ్-2047* లక్ష్యాలతో పెట్టుబడులను ఆకర్షించే విధానాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన పాలమూరు రైతుల త్యాగాన్ని గుర్తించాలని, అమర రాజా సంస్థ స్థానిక యువతకు ఉద్యోగాల్లో అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో కాలుష్య రహిత రవాణా అవసరం పెరిగిందని, ఈవీ రంగంలో తెలంగాణ కీలక కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు.

అమర రాజా సంస్థ ప్రపంచ స్థాయి కంపెనీగా ఎదిగి చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా వంటి దేశాల సంస్థలతో పోటీ పడుతోందని రేవంత్ రెడ్డి కొనియాడారు. చైనా ఆధిపత్యం ఉన్న ఈవీ రంగంలో భారత సంస్థలు ముందుకు రావాలంటే అమర రాజా వంటి కంపెనీలను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.

## వరంగల్ ఎయిర్‌పోర్టు క్రెడిట్ మోదీదే.. రేవంత్‌కు కాదన్న రామచందర్‌రావు

**మొదటిపేజీ తరువాయి**

క్రెడిట్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

మీడియాతో మాట్లాడుతూ ఆయన.. 2011లో రైట్స్ (RITES) సంస్థ దేశంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుపై నిర్వహించిన సాధ్యాసాధ్యాల అధ్యయనంలో వరంగల్, కడప ప్రాంతాలు చోటు దక్కించుకున్నాయని గుర్తుచేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత *ఉడాన్ (UDAN)* పథకం ద్వారా దేశవ్యాప్తంగా ప్రాంతీయ విమానయాన సేవలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.

ఈ క్రమంలో దేశంలో కొత్తగా 88 విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, అందులో వరంగల్ ఎయిర్‌పోర్టు కూడా ఉందని చెప్పారు. అయితే భూసేకరణ ప్రక్రియ పూర్తికాకపోవడంతోనే వరంగల్ విమానాశ్రయ నిర్మాణం ఆలస్యమైందని పేర్కొన్నారు.

వరంగల్‌కు విమానాశ్రయం వస్తోందంటే దానికి ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాలే కారణమని, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై అనవసరంగా రాజకీయ ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు.

అదే విధంగా, తెలంగాణలో మరో కీలక ప్రాజెక్టుగా ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు దిశగా కూడా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రామచందర్‌రావు వెల్లడించారు. రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం సహకరిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గడువు పొడిగింపు

**మొదటిపేజీ తరువాయి**




తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు గడువును పొడిగించింది. తొలుత నిర్ణయించిన గడువు ముగియనున్న నేపథ్యంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులు, క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న నమోదు ప్రక్రియ, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో *ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను ఆగస్టు 3 వరకు* పొడిగిస్తున్నట్లు ప్రకటించింది.

ఎన్నికల సంఘం విడుదల చేసిన తాజా షెడ్యూల్ ప్రకారం, ఆగస్టు 3 వరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారు. అలాగే ఓటర్లు స్వయంగా కూడా తమ వివరాలను సమర్పించే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు నమోదు చేసుకోని అర్హులైన పౌరులు, 18 సంవత్సరాలు నిండిన యువత, చిరునామా మార్చుకున్న వారు, పేర్లు లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

### ఆగస్టు 10న ముసాయిదా జాబితా

గడువు ముగిసిన అనంతరం ఎన్నికల అధికారులు అందిన దరఖాస్తులను పరిశీలించి *ఆగస్టు 10న ముసాయిదా ఓటర్ల జాబితాను* విడుదల చేయనున్నారు. ఈ ముసాయిదా జాబితాలో కొత్తగా నమోదు చేసిన పేర్లు, తొలగించిన పేర్లు, సవరించిన వివరాలు ప్రతిబింబిస్తాయి. దీంతో ఓటర్లు తమ వివరాలను మరోసారి పరిశీలించుకునే అవకాశం లభిస్తుంది.

### అభ్యంతరాలకు నెలరోజుల గడువు

ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత *ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు* అభ్యంతరాలు, సూచనలు, సవరణల కోసం దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ కాలంలో ఓటర్లు తమ పేరు జాబితాలో లేకపోయినా, తప్పుగా నమోదైనా, మరణించిన వ్యక్తుల పేర్లు కొనసాగుతున్నా లేదా ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఉన్నా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.

కొత్తగా ఓటు హక్కు పొందిన వారు కూడా ఈ దశలో తమ పేర్లను చేర్చుకునేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎన్నికల సంఘం ఇందుకు అవసరమైన ఫారాలు, ఆన్‌లైన్ సేవలను కూడా అందుబాటులో ఉంచనుంది.

### అక్టోబర్ 8లోపు విచారణ పూర్తి

అభ్యంతరాల స్వీకరణ అనంతరం ఎన్నికల అధికారులు ప్రతి దరఖాస్తును పరిశీలించి, అవసరమైతే సంబంధిత వ్యక్తులను విచారణకు పిలుస్తారు. అన్ని అభ్యంతరాలపై *అక్టోబర్ 8లోపు* విచారణ పూర్తి చేసి నిర్ణయాలు తీసుకోవాలని ఈసీఐ రాష్ట్ర ఎన్నికల యంత్రాంగాన్ని ఆదేశించింది. అనంతరం అన్ని సవరణలను పొందుపరిచి తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు.

### ప్రత్యేక సమగ్ర సవరణ ఎందుకు?

ప్రతి ఎన్నికకు ముందు ఓటర్ల జాబితా పూర్తిగా ఖచ్చితంగా ఉండేలా ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపడుతుంది. కాలక్రమేణా కొత్త ఓటర్లు చేరడం, కొందరు ఇతర ప్రాంతాలకు మారడం, మరికొందరు మరణించడం వంటి కారణాలతో ఓటర్ల జాబితాలో మార్పులు చోటుచేసుకుంటాయి. వీటిని సరిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం.

ప్రత్యేక సమగ్ర సవరణ ద్వారా ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల్లో ఉండకుండా చూడటం, నకిలీ నమోదులను తొలగించడం, అర్హులైన ప్రతి పౌరుడి పేరును జాబితాలో చేర్చడం వంటి చర్యలు చేపడతారు.

### ఓటర్లు చేయాల్సినవి

ఈ గడువులోపు ప్రతి ఓటరు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. పేరు లేకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవాలి. అలాగే పేరు, వయస్సు, లింగం, చిరునామా వంటి వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే సవరించుకోవచ్చు. వివాహం, ఉద్యోగం లేదా ఇతర కారణాలతో చిరునామా మారిన వారు కూడా తమ ఓటును కొత్త ప్రాంతానికి బదిలీ చేసుకునే అవకాశం ఉంది.

### బీఎల్‌వోల పాత్ర కీలకం

ఈ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) కీలక పాత్ర పోషించనున్నారు. వారు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించడం, అవసరమైన ఫారాలను అందించడం, ఓటర్ల సందేహాలను నివృత్తి చేయడం వంటి బాధ్యతలు నిర్వర్తిస్తారు. ప్రజలు బీఎల్‌వోలతో సహకరించి సరైన సమాచారం అందించాలని ఎన్నికల సంఘం కోరుతోంది.

### ఆంధ్రప్రదేశ్‌లోనూ గడువు పొడిగింపు

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి గడువును కేంద్ర ఎన్నికల సంఘం *ఈ నెల 24 వరకు* పొడిగించింది. ఇప్పుడు తెలంగాణలో కూడా గడువు పెంచడంతో అర్హులైన ఓటర్లందరికీ తమ వివరాలను నమోదు చేసుకునేందుకు లేదా సవరించుకునేందుకు అదనపు సమయం లభించింది.

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకమైన, తప్పుల్లేని, విశ్వసనీయమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయడమే కేంద్ర ఎన్నికల సంఘం లక్ష్యంగా ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును సురక్షితం చేసుకోవాలని ఎన్నికల అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సోనమ్ వాంగ్‌చుక్ ప్రాణాలకు ముప్పు

**మొదటిపేజీ తరువాయి**

స్పందించాలని ఆయన పట్టుబడుతున్నారు. అయితే, రోజులు గడుస్తున్న కొద్దీ ఆయన ఆరోగ్యం అత్యంత వేగంగా క్షీణిస్తుండటంతో దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఆయన ప్రాణాలను కాపాడాలంటూ రాకేశ్ కుమార్ సైనీ అనే వ్యక్తి ఢిల్లీ హైకోర్టులో అత్యవసరంగా ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) దాఖలు చేశారు.

హైకోర్టులో దాఖలైన ఈ పిటిషన్‌పై బుధవారం అత్యవసర విచారణ జరిగింది. పిటిషనర్ రాకేశ్ కుమార్ సైనీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయస్థానం ముందు హాజరై వాంగ్‌చుక్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వివరించారు. 17 రోజులుగా ఆహారం తీసుకోకపోవడం వల్ల వాంగ్‌చుక్ శరీరం పూర్తిగా సహకరించడం లేదని, మరో రెండు రోజుల్లో ఆయన ప్రాణాలకే ముప్పు వచ్చే ప్రమాదం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కాలయాపన చేస్తే ఒక గొప్ప పర్యావరణవేత్తను దేశం కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి న్యాయస్థానం తక్షణమే స్పందించి, ఆయనకు అత్యవసర వైద్య సేవలు అందించేలా ఉత్తర్వులు ఇవ్వాలని వేడుకున్నారు.

నిరాహార దీక్ష ప్రారంభించినప్పటి నుంచి సోనమ్ వాంగ్‌చుక్ ఏకంగా 8.25 కిలోల బరువు కోల్పోయారని పిటిషనర్ న్యాయస్థానానికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన తీవ్రమైన శారీరక బలహీనతను ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిరంతరం రక్తంలో చక్కెర (షుగర్) స్థాయిలు పడిపోవడం, విపరీతమైన తలతిరగడం, కండరాల క్షీణత వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఆయన బాధపడుతున్నారని వివరించారు. శరీరానికి కనీస పోషకాలు అందకపోవడం వల్ల అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని, తక్షణమే ఐసీయూ తరహా వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

ఈ పిటిషన్‌లోని అంశాలను, అందులోని అత్యవసరతను జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియాతో కూడిన ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం తీవ్రంగా పరిగణించింది. ఒక పౌరుడి ప్రాణాలకు సంబంధించిన విజ్ఞప్తి కావడంతో కోర్టు తక్షణమే స్పందించింది. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఢిల్లీ ప్రభుత్వానికి, అలాగే అదనపు సొలిసిటర్ జనరల్‌కు హైకోర్టు కీలక నోటీసులు జారీ చేసింది. సోనమ్ వాంగ్‌చుక్ ప్రాణాలను కాపాడేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో, ఈ విషయంలో ప్రభుత్వాల వైఖరి ఏంటో తక్షణమే స్పష్టం చేయాలని ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

శాంతియుత పద్ధతిలో నిరాహార దీక్ష చేయడం అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పిటిషన్‌లో లాయర్ వాదించారు. ఒక పౌరుడు ఆ హక్కును వాడుకుంటూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటుంటే ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ప్రేక్షక పాత్ర పోషించలేవని స్పష్టం చేశారు. పౌరుల ప్రాణాలను, ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వాల కనీస రాజ్యాంగ బాధ్యత అని గుర్తు చేశారు. అందుకే కేవలం బలవంతంగా వైద్యం అందించడం మాత్రమే కాకుండా, వాంగ్‌చుక్ లేవనెత్తిన ప్రజా సమస్యలపై కేంద్రం తక్షణమే అధికారికంగా చర్చలు ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోర్టును కోరారు.

బుధవారం జరిగిన విచారణ సమయంలో ప్రభుత్వాల తరఫున ఎలాంటి న్యాయవాదులు లేదా ప్రతినిధులు కోర్టుకు హాజరు కాలేదు. దీనికి గల కారణాన్ని కూడా ధర్మాసనం తన ఉత్తర్వుల్లో నమోదు చేసింది. ఢిల్లీలోని జిల్లా కోర్టుల ఆర్థిక అధికార పరిధిని పెంచడాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీ హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రస్తుతం విధుల బహిష్కరణకు పిలుపునిచ్చింది. ఈ సమ్మె కారణంగా న్యాయవాదులందరూ కోర్టు కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ తరఫు న్యాయాధికారులు కూడా రాలేకపోయారని, అందుకే గురువారం నాడు ప్రభుత్వాలు తమ సమాధానాన్ని ఖచ్చితంగా కోర్టుకు సమర్పించాలని ధర్మాసనం స్పష్టం చేసింది.

మరోవైపు జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్‌చుక్ తన పట్టుదలను ఏమాత్రం సడలించడం లేదు. తన ఆరోగ్యం ఎంత క్షీణించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం తనతో ముఖాముఖి చర్చలు జరిపే వరకు నిరాహార దీక్షను విరమించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పెద్దలు కదిలివచ్చి తమ డిమాండ్లపై స్పష్టమైన లిఖితపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనాల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టడానికైనా సిద్ధమే తప్ప, సమస్య పరిష్కారం కాకుండా వెనక్కి తగ్గేది లేదని వాంగ్‌చుక్ ప్రకటించారు.

వాంగ్‌చుక్ మొండిపట్టుపై పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఆయన ఆరోగ్యం చాలా ప్రమాదకర స్థాయికి చేరిందని, వైద్యుల మాట విని దీక్ష విరమించాలని సీజీపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కోరినప్పటికీ వాంగ్‌చుక్ వినడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. వాంగ్‌చుక్ ప్రాణాలు దేశానికి ఎంతో విలువైనవని, దయచేసి దీక్షను ఆపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం రోజున తాను స్వయంగా జంతర్‌మంతర్ దీక్షా శిబిరానికి వచ్చి వాంగ్‌చుక్‌ను వ్యక్తిగతంగా కలుస్తానని, ఆయనకు సంఘీభావం తెలపడంతో పాటు ఆరోగ్యంపై చర్చిస్తానని కేజ్రీవాల్ వెల్లడించారు.

## తెలంగాణలో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

**మొదటిపేజీ తరువాయి**



తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తన లేఖలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసుల విచారణను నిర్ణీత గడువులో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత చిన్నారులు, వారి కుటుంబాలకు పూర్తి రక్షణ కల్పించడంతో పాటు విచారణ సమయంలో ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా చూడాలని కోరారు.

అలాగే, కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలు మాయం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, దర్యాప్తు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

షాబాద్ ఘటనను ప్రస్తావించిన పవన్ కల్యాణ్.. ఈ కేసులో బాధితులను రక్షించడంలో పోలీసులు విఫలమయ్యారని పేర్కొన్నారు. పోక్సో కేసు నమోదై ఉన్నప్పటికీ నిందితుడికి బెయిల్ లభించడం కూడా వ్యవస్థ వైఫల్యాన్ని సూచిస్తోందన్నారు. ఈ ఘటనలో పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని అభిప్రాయపడ్డారు.

పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసిందని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. చిన్నారుల భద్రత విషయంలో రాజీకి తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని తన లేఖలో పేర్కొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సమీక్ష

- **ప్రభుత్వ పథకాలను లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి బ్యూరో, జూలై 15(డిడి9 వార్త):**

జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సమగ్ర ఇంటింటి సర్వే (సర్) కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో సర్వే సంతృప్తికరంగా కొనసాగుతోందని, పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా కామారెడ్డి మున్సిపాలిటీలో సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసి ఎన్యుమరేషన్ ఫారాలను త్వరితగతిన డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను రేషనలైజ్ చేసి కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈఆర్‌వోలు, ఏఆర్‌వోలకు ఆదేశించారు. ఈ ప్రతిపాదనలను ఈ నెల 20వ తేదీలోపు కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని సూచించారు.

భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించి పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజావాణిలో వచ్చే భూ సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. తహసీల్దార్, ఎస్ఆర్‌వో కార్యాలయాల నిర్మాణం కోసం అవసరమైన భూములను త్వరగా గుర్తించి కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాల కింద వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సింగూర్ కాంటింజెన్సీ తాగునీటి



పనులపై సమీక్షిస్తూ, సింగూర్ ప్రాజెక్టుపై ఆధారపడిన 14 మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో నీటి సంరక్షణ చర్యలను వెంటనే ప్రారంభించాలని ఎంపీడీవోలు, డీఆర్‌డీవో పీడీతో పాటు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గుడిసెల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కలెక్టర్ సూచించారు. డెమో ఆథెంటికేషన్ వంటి సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉపాధి హామీ పథకం ద్వారా గరిష్ఠంగా పనిదినాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.

జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి నిర్ణీత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మైలారంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

- **సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి – మండల అధ్యక్షుడు చందూరి హన్మాండ్లు**
- **నిజాంసాగర్ నుంచి వెంటనే నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్**

**బాన్సువాడ, జూలై 15(డిడి9 వార్త):**

నసురుల్లాబాద్ మండలంలోని మైలారం శ్రీ రాజరాజేశ్వర ఆలయం వద్ద బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు చందూరి హన్మాండ్లు మాట్లాడుతూ, సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా మండలంలో నాట్లు వేసిన రైతుల పంటలు సాగునీరు లేక ఎండిపోతున్నాయని, వెంటనే నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ కార్యవర్గ సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయకపోవడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు, పంట నష్టాల సమయంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని కోరారు.

ఈ సమావేశంలో బిఎల్ఏ1 సుధాకర్ గౌడ్, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము ధనుంజయ్, నెమలి సర్పంచ్ రామ్ గోపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ సాయిలు, శేఖర్, మామిళ్ల గంగారెడ్డి, నాగరాజు, పెరక రాములు, గంగాధర్, మహేష్, సుబ్రహ్మణ్య స్వామి, సంతోష్, సాయిలు, కృష్ణ, ప్రవీణ్, శివకుమార్, రాజు, బీఎల్ఏ1లు, బూత్ అధ్యక్షులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే.. ప్రాణంతో పాటు ప్రోత్సాహకం : సీపీ సాయి చైతన్య

**నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందేలా చూడటంతో పాటు, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మంచి మనసున్న పౌరులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక పథకాలను ప్రవేశపెట్టింది. రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న 'పీఎం రాహత్', 'పీఎం రాహ్‌వీర్' పథకాల గురించి నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య బుధవారం ఒక ప్రకటనలో వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే లభించే 'గోల్డెన్ అవర్' సమయం బాధితుడి ప్రాణాలను కాపాడటంలో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బాధితులకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా పౌరుల్లో మానవత్వాన్ని పెంపొందించడం ఈ పథకాల ముఖ్య ఉద్దేశమని సీపీ తెలిపారు.



పీఎం రాహత్ పథకం కింద రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత క్యాష్‌లెస్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. ఒకవేళ చికిత్స ఖర్చు అంతకంటే తక్కువ ఉన్నా, ప్రమాదం జరిగిన రోజు నుంచి గరిష్ఠంగా వారం రోజుల వరకు ప్రభుత్వం ఉచిత చికిత్సను అందిస్తుంది. ఈ సదుపాయం ప్రభుత్వం గుర్తించిన ఎంపానెల్డ్ ఆసుపత్రుల్లో మాత్రమే వర్తిస్తుందని నిజామాబాద్ నగరంలోని మనోరమ, ప్రగతి హాస్పిటళ్లు ప్రస్తుతం ఈ పథకం కింద పైలట్ ప్రాతిపదికన సేవలు అందిస్తున్నాయని ఆయన వెల్లడించారు.

మరోవైపు, రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే సామాన్యులను గుర్తించి 'రాహ్‌వీర్'లుగా గౌరవించడమే కాకుండా వారికి రూ.25,000 నగదు ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం అందజేస్తుందని సీపీ వివరించారు. ప్రమాదాలకు సంబంధించిన సమగ్ర వివరాలను ఈడార్ పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులను చూసి వెనుకాడకుండా 112, 100 లేదా 108 నంబర్లకు సమాచారం అందించి తోటివారి ప్రాణాలను కాపాడాలని కమీషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. బాధితులకు సాయం చేసే ప్రతి పౌరుడు ఒక 'రాహ్‌వీర్'గా నిలవాలని ఆయన కోరారు.

# ఓటరు జాబితా సవరణలో వేగం పెంచండి: బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

ఓటరు జాబితా సమగ్ర సవరణలో భాగంగా చేపట్టిన ఆన్‌లైన్ డిజిటైజేషన్, మ్యాపింగ్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ప్రభుత్వ పథకాల సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బోధన్ ఆర్డీఓ కార్యాలయంలోని వీసీ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో మ్యాపింగ్ కాని వారి వివరాలు, మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తొలగించాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా వ్యవహరించాలని సూచించారు. కలెక్టర్ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం పంచాయతీ రాజ్, మున్సిపల్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఆదేశించారు.

**గైర్హాజరు అయితే చర్యలు తప్పవు**

ఓటరు జాబితా సవరణ వంటి అత్యంత కీలకమైన ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. సమావేశానికి గైర్హాజరైన సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కారణం లేకుండా విధులకు గైర్హాజరైన వారిని ఆర్డీఓ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని, అటువంటి వారి వేతనాలు నిలిపివేయడంతో పాటు విధుల నుంచి తొలగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బోధన్ ఆర్డీఓ, మున్సిపల్ చైర్‌పర్సన్, ఏసీపీ, నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, డీఎల్‌పీఓ, ఎంపీడీఓలు, ఎంపీఓలు, డీఎంహెచ్ఓ, సీడీపీఓ, ఎలక్షన్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 100 రోజుల్లో 794 మొబైల్ ఫోన్లు రికవరీ కామారెడ్డి పోలీసుల ఘన విజయం

**కామారెడ్డి బ్యూరో, జూలై 15 (డిడి9 వార్త):**

మొబైల్ ఫోన్ పోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కేంద్ర ప్రభుత్వ సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా పోయిన ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందజేస్తున్నామని కమారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర తెలిపారు.జిల్లా పోలీసుల ప్రత్యేక బృందాలు, సాంకేతిక విభాగం సమన్వయంతో గత 100 రోజుల్లో రూ.1.27 కోట్ల విలువైన 794 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు వెల్లడించారు. అలాగే గత 30 రోజుల్లో రూ.21.76 లక్షల విలువైన 136 మొబైల్ ఫోన్లను గుర్తించి యజమానులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.ఇప్పటి వరకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొత్తం 5,075 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, సుమారు రూ.8.12 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు అందజేయడం జరిగిందని ఎస్పీ వివరించారు.మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సిఈఐఆర్ పోర్టల్‌లో కూడా నమోదు చేయాలని సూచించారు. ఫోన్ ఐఎమ్ఈఐ నంబర్ ఆధారంగా ట్రాకింగ్ చేపట్టి, ఇతర రాష్ట్రాల్లో ఉన్నా గుర్తించి రికవరీ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.రికవరీ అయిన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసేందుకు లేదా మరిన్ని వివరాల కోసం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆపరేషన్ టీమ్ ఇన్‌చార్జి బాలరాజును 8712686114 నంబర్‌లో సంప్రదించాలని ఎస్పీ సూచించారు.జిల్లా ప్రజలు సిఈఐఆర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# ఎండుతున్న పంటలు... నిజాంసాగర్ నీటి కోసం ఉద్యమం

**నిజామాబాద్ కోటగిరి జూలై 15(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో బారస, భాజపా ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు అందించారు హల్దీ వాగు నుంచి నీటిని నిజాంసాగర్ పై తరలించాలని గతంలో శాసనసభాపతి పోచారం ప్రకటించిన విధంగా నీటిని తీసుకురావాలి మాజీ ఎమ్మెల్యే బారాస సీనియర్ నాయకులు బాజిరెడ్డి గోవర్ధన్ డిమాండ్ వర్షాభవ పరిస్థితుల వల్ల నిజాంసాగర్ ఆయకట్టు కింద సాగుచేసిన పంటలు ఎండిపోతుంటే పాలకులు, పట్టించుకోవడం లేదంటూ భాజపా, బారస నాయకులు ఉద్యమాలు చేస్తున్నారు. రెండు రోజుల క్రితం భాజపా నాయకులు తాసిల్దార్ వినతిపత్రం అందజేశారు. బుధవారం కోటగిరి మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయం ముందు బారాస మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో రైతు మహాధర్న కార్యక్రమం నిర్వహించారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఆల్డి వాగు ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టులోకి రోజుకు ఒక టీఎంసీ నీటిని తరలించుకోవచ్చిందని గతంలో ప్రకటించిన ప్రస్తుత బాన్సుడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆ దిశగా అడుగులు వేసి, నిజాంసాగర్ ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేయించి. నిజం సాగర్ ఆయకట్టు రైతులను ఆదుకోవాలని బాజిరెడ్డి గోవర్ధన్ డిమాండ్ చేశారు. లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది అంటూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తూ బారాస పార్టీపై ఉన్న కక్షతో ఉద్దేశపూర్వకంగా పంటలను ఎండ కొట్టడానికి నీటిని విడుదల చేయడం లేదంటూ బాజిరెడ్డి గోవర్ధన్ డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల కోసమే కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు గొప్పగా చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి, ఎండుతున్న పంటలు కనిపించడం లేదా? అంటూ బాజిరెడ్డి గోవర్ధన్, సూటి ప్రశ్న వేశారు.



# మేరా యువ భారత్‌లో యువ వాలంటీర్‌ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి బ్యూరో, జూలై 15(డిడి9 వార్త):**

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో యువ వాలంటీర్‌ల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి నిజామాబాద్-కామారెడ్డి జిల్లాల మేరా యువ భారత్ అధికారి బి. రమేష్ తెలిపారు.దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి చేరవేయడం, గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాల ఏర్పాటు ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను బలోపేతం చేయడం ఈనియామకాల ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై, కామారెడ్డి జిల్లాకు చెందిన వారై ఉండడంతో పాటు సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి ఉండాలి.ఆసక్తి గల అభ్యర్థులు మై భారత్




అధికారిక పోర్టల్లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకుని దరఖాస్తు సమర్పించాలి. దరఖాస్తుకు ఎలాంటి రుసుము లేదు. దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ జూలై 20, 2026.ఎంపికైన యువ వాలంటీర్‌లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం రెండేళ్ల పాటు అందజేయనున్నారు. ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున వాలంటీర్‌లను ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి శిక్షణతో పాటు సర్టిఫికెట్ కూడా అందజేయబడుతుంది.మరిన్ని వివరాలకు మేరా యువ భారత్ నిజామాబాద్ కార్యాలయాన్ని 7780338076 నంబర్‌లో సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఐఐఐటీలో ఎంపికైన విద్యార్థినికి రెడ్‌క్రాస్ ద్వారా ఆర్థిక సహాయం

**కామారెడ్డి బ్యూరో, జూలై 15(డిడి9 వార్త):**

బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన వడ్ల నక్షత్ర బాసర ఐఐఐటీలో సీటు సాధించింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో ఉన్నత విద్యను కొనసాగించేందుకు సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను ఆమె కుటుంబ సభ్యులు కోరారు.విద్యార్థిని పరిస్థితిని గుర్తించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని నక్షత్రకు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని ఉన్నత చదువుల్లో రాణించి మంచి భవిష్యత్తు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఎన్.వై. గిరి, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఎం. రాజన్న, అంకన్నగారి నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేసే దిశగా కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేయాలని బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ యాదవ్ పిలుపునిచ్చారు. రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో ఆయన అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ సమీక్షా సమావేశానికి జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్, అసెంబ్లీ ఇంచార్జి, కార్పొరేటర్ ఆదిత్య పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విపుల్ గౌడ్, ఆదిత్య పాటిల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత అగ్రభాగంలో ఉండాలని సూచించారు. గ్రామ, మండల, అసెంబ్లీ స్థాయి కమిటీల నియామక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేసే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

సమావేశానంతరం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్బోల్ల శ్రీకాంత్, రెంజల్ మండల అధ్యక్షుడు గైని కిరణ్ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అవేస్, వివిధ మండలాల అధ్యక్షులు రంజిత్ ఎ డపల్లి, యాగ్నెష్ బోధన్, ప్రవీణ్ నవీపేట్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాయినాథ్ యాదవ్, మోహన్ బీమార్తి, ప్రకాష్, సంస్థోదీన్, నిరడి శ్రీకాంత్, దగ్గుల శ్రీకాంత్, సుశాంత్, ప్రశాంత్, సాయికిరణ్, రవి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటా ఇంకుడు గుంత తప్పనిసరి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మ శరత్‌రెడ్డి
- జల జీవన్ మిషన్ అభియాన్‌లో భాగంగా బోధన్‌లో అవగాహన

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఇంట్లోనూ ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ 'జల జీవన్ మిషన్ అభియాన్'లో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఆవశ్యకతపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పద్మ శరత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ మాట్లాడుతూ.. వర్షపు నీరు కాలువల్లో చేరి వృథా కాకుండా, పడిన చోటే భూమిలోకి ఇంకేలా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని సూచించారు. పెరుగుతున్న నీటి అవసరాల దృష్ట్యా భూగర్భ జల మట్టాన్ని పెంచడం కాలానుగుణ అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రైవేట్ సంస్థలు కూడా ఇంకుడు గుంతల నిర్మాణాన్ని బాధ్యతగా చేపట్టాలన్నారు. భవిష్యత్ తరాలకు నీటి కష్టాలు లేకుండా ఉండాలంటే



నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమంగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శరత్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## చైతన్ నగర్‌లో పోతంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**నిజామాబాద్ జిల్లా/పోతంగల్/ జులై 15 ( డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం చైతన్ నగర్ గ్రామంలో గ్రామీణ ప్రజలకు కంటి సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించేందుకు సర్పంచ్ కాంత సునీల్ ఆధ్వర్యంలో, పోతంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు ఈ శిబిరంలో గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో వృద్ధులు, మహిళలు, యువకులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు కంటి సమస్యలు ఉన్నవారికి ప్రాథమిక పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి తదుపరి వైద్య సహాయం అందిస్తామని నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ కాంత సునీల్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్‌లోనూ నిర్వహిస్తాం. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:పోతంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పున్నే అర్జున్, ఉపాధ్యక్షుడు గంధపు దత్తు, ప్రధాన కార్యదర్శి వడ్ల సురేష్, కార్యదర్శి బ్యాగరి విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల యాదవ్ రావు, కోశాధికారి సర్గు లక్ష్మణ్, గౌరవ సలహాదారులు నూత్ పల్లి గణేష్, కనకమెడల శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ పాకాల గజేందర్, కార్యవర్గ సభ్యులు మొండే భీమ్ రావు, రాజేష్, ముత్యాల శ్రీకాంత్, షేక్ అజారుద్దీన్, సద్దాం, శ్రీను, ఉప సర్పంచ్ యాదవ్ మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## బోథ్ PACS చైర్మన్ పదవిని ఈసారి రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించాలి బోథ్, రెడ్డి సంఘాల డిమాండ్

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ జూలై 15(డి డి 9):-**

బోథ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) చైర్మన్ పదవిని ఈసారి రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించాలని బోథ్, పొచ్చెర, ధన్నూర్, కౌటా మరియు పరిసర గ్రామాల రెడ్డి సంఘాల ప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా డిమాండ్ చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా బోథ్ PACS చైర్మన్ పదవి రెడ్డి సామాజిక వర్గానికి దక్కలేదని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఈ వర్గానికి ఇప్పటికైనా సముచిత ప్రాధాన్యం కల్పించాలని వారు కోరుతున్నారు.

బోథ్ ప్రాంత రాజకీయ చరిత్రలో మాజీ ఎంపీ శ్రీ తక్కల మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ రామేశ్ చంద్రారెడ్డి, సర్పంచ్ ఏలేటి రెడ్డి, నల్లా రాం రెడ్డి, జక్కా సాయిరెడ్డి, సామ నర్సరెడ్డి , మాజీ జెడ్పీటీసీ శ్రీ సంతెన్న తదితర రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులు వివిధ కాలాల్లో ఎంపీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, సహకార రంగ నాయకులు, పార్టీ పదవుల్లో సేవలందిస్తూ బోథ్ ప్రాంత అభివృద్ధిలో తమదైన ముద్ర వేశారని వారు గుర్తు చేస్తున్నారు. అలాంటి నాయకత్వ సంప్రదాయం ఉన్నప్పటికీ, గత కొంతకాలంగా రెడ్డి సామాజిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం తగ్గిపోవడం ఆ వర్గంలో అసంతృప్తికి దారితీసిందని వారు పేర్కొంటున్నారు. వ్యవసాయ రంగం, సహకార వ్యవస్థ, గ్రామీణాభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో రెడ్డి సామాజిక వర్గం కీలక పాత్ర పోషిస్తోందని, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న ఈ వర్గానికి గుర్తింపుగా బోథ్ PACS చైర్మన్ పదవిని ఈసారి రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. బోథ్, పొచ్చెర , ధన్నూర్, కౌటా మరియు పరిసర గ్రామాల రెడ్డి సంఘాలు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు బోథ్ PACS చైర్మన్ పదవిని ఈసారి రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించడం ద్వారా సామాజిక సమతుల్యతకు, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న వర్గాలకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బోధన్‌లో ముమ్మరంగా ఓటరు దరఖాస్తుల స్వీకరణ

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

బోధన్ పట్టణంలోని బురుడు గల్లీలో ఉన్న చౌక ధరల దుకాణం నెం. 565 వద్ద ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. బూత్ నెం.75, 76 పరిధిలోని ఓటర్ల నుంచి బీఎల్‌ఓలు రజిత, రోజా, లక్ష్మి, భూలక్ష్మి దరఖాస్తు ఫారాలను స్వీకరిస్తున్నారు. గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి చౌక ధరల దుకాణం నిర్వాహకులు పి.ఉమా, పూజారి లింగం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలు మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకోని ఓటర్లు వెంటనే



తీసుకోవాలని, ఫారాలు తీసుకున్న వారు వివరాలను పూర్తి చేసి త్వరితగతిన సమర్పించాలని సూచించారు. ఓటరు నమోదు, సవరణల్లో ఏవైనా సమస్యలు ఉన్నా లేదా సందేహాలున్నా తమను సంప్రదించాలని వారు ఓటర్లకు తెలిపారు.

## ఈ నెల 19న బోధన్‌లో జగన్నాథ రథయాత్ర

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

పూరీ జగన్నాథ రథయాత్రను తలపించేలా ఈ నెల 19న బోధన్ పట్టణంలో జగన్నాథ రథయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇస్కాన్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ఇస్కాన్ నిర్వాహకురాలు రత్నమై రాధికా దేవి మాట్లాడుతూ.. 19న అచన్‌పల్లిలోని అలివేలు మంగమ్మ మందిరం నుండి రథయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. యాత్ర శక్కర్‌నగర్, కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా టీటీడీ కళ్యాణ మండపం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు జగన్నాథుడి దివ్య దర్శనం కల్పించడంతో పాటు మహా ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ భక్తిశ్రద్ధల ఉత్సవానికి సుమారు 10 వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు విశిష్ట అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇస్కాన్ ప్రతినిధులు అశోకాత్మ నిథైదాస్, కేశవులు కరుణానిధి దాస్, నిత్యరూప నరహరిదాస్, కరణానాథ్ కృష్ణ దాస్, శివరామ్ ప్రభూజీ, చల్లా నాగేశ్వ రావు ప్రభూజీ, గోవిందే దాస్ ప్రభూజీ, రవి ప్రభూజీ తదితరులు పాల్గొన్నారు.




## పార్టీ ఆదేశాల మేరకు సమన్వయంతో పనిచేయాలి: కొంజర్ల శ్రీనివాస్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ కార్యాలయంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బుధవారం బీజేపీ పార్టీ బోధన్ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ ఎస్ఐఆర్ టీమ్ సభ్యులు కొంజర్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని, బూత్ స్థాయి నమోదు వివరాలను శ్రీనివాస్‌కు వివరించారు. నియోజకవర్గంలో ఈ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసిన తీరును రాష్ట్ర టీమ్ సభ్యులు కొంజర్ల శ్రీనివాస్ అభినందించారు. భవిష్యత్తులో కూడా పార్టీ అధిష్టానం నిర్దేశించిన విధంగా కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, జిల్లా ఐటీ సెల్ ఇంచార్జి పిల్లి శ్రీకాంత్, వివిధ మండలాల అధ్యక్షులు గోపీకిషన్, ఇంద్రకరణ్, సుదర్శన్, సీనియర్ నాయకులు సుధాకర్ చారి, గుంత గంగాధర్, మల్లెపూల శ్రీనివాస్, ఇర్వంత్ రావు పటేల్, పవన్, ప్రధాన కార్యదర్శి అర్వింద్ తదితరులు పాల్గొన్నారు.



## బోధన్‌లో ప్రభుత్వ పాఠశాలకు నీటి కష్టాలు తీర్చిన మున్సిపల్ వైస్ చైర్మన్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

బోధన్ పట్టణంలోని ధ్యాకం గల్లీలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల (బాలుర) లో నెలకొన్న నీటి సమస్యకు మున్సిపల్ వైస్ చైర్మన్ మీర్ ఇలియాస్ అలీ శాశ్వత పరిష్కారం చూపారు. పాఠశాలలో గత ఏడాది కాలంగా నీటి మోటారు చెడిపోయి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన గుర్తించారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో బావికి మరమ్మతులు చేయించడంతో పాటు నూతన మోటార్‌ను, పంపు సెట్టును ఏర్పాటు చేయించారు. దీంతో పాఠశాలలో నీటి సమస్య పరిష్కారం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ.. నీటి కొరత తీరడంతో విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా మారిందని ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ఇతర సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని వైస్ చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోదావరి, స్పందన, వంశీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితా సవరణలో రాజకీయ పార్టీలు సహకరించాలి

- బోధన్ ఆర్‌డీఓ విజయ కుమారి

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని బోధన్ ఆర్‌డీఓ విజయ కుమారి, తహసిల్దార్ విట్టల్ పేర్కొన్నారు. బుధవారం ఆర్‌డీఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు పాల్గొని, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో చర్చించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో డిజిటలైజేషన్ కాని వివరాలను సేకరించి, వాటిని సరిచేయడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ఇంటింటి సర్వేలో భాగంగా బీఎల్‌ఓలు అందించే ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ఓటర్లు ఎవరూ జాబితాలో తప్పిపోకుండా, మరణించిన వారు లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను పారదర్శకంగా సరిచూసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బీజేపీ బోధన్ పట్టణ అధ్యక్షుడు పసుపులేటి గోపికిషన్, ఎడపల్లి మండల అధ్యక్షుడు, బీఎల్‌ఏ1 కోల ఇంద్రకరణ్, బోధన్ రూరల్ అధ్యక్షుడు సిర్ప సుదర్శన్, ఎంఐఎం నాయకుడు ఇలియాస్, ఆప్ నాయకుడు జునైద్ అహ్మద్ ఇతర రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## హున్సలో పేకాట ఆడుతున్న ఆరుగురి అరెస్ట్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

సాలూర మండలం హున్స గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. బోధన్ రూరల్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. హున్స శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న రూ. 3,710 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ



తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## పోలీసులపై దాడి కేసులో నలుగురికి మూడేళ్ల జైలు శిక్ష

**నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడికి పాల్పడిన నలుగురు నిందితులకు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష పడింది. ఈ మేరకు నిజామాబాద్‌లోని III అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి (ఫ్యామిలీ కోర్టు) డి.దుర్గా ప్రసాద్ తీర్పు వెలువరించారు. నిందితులకు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసు వివరాల్లోకి వెళితే.. గత ఏడాది జూన్ 22, 23 తేదీల మధ్య రాత్రి సమయంలో మోర్తాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డొంకల్ గ్రామ సమీపంలో కానిస్టేబుళ్లు తోపారపు వినయ్, షౌకత్ అలీ క్రైమ్ బీట్ నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో రాజస్థాన్ డాబా వద్ద అనుమానాస్పదంగా ఉన్న దాల్మల్కా భూపతి, నూతికట్టు శివ కుమార్, నూతికట్టు శ్రీవర్ధన్, తోపరం శశి శేఖర్ అనే నలుగురు వ్యక్తులను పోలీసులు ప్రశ్నించారు. దీనిపై ఆగ్రహించిన



నిందితులు పోలీసులను దుర్భాషలాడటమే కాకుండా, విధులకు ఆటంకం కలిగించారు. అంతటితో ఆగకుండా కానిస్టేబుల్ షౌకత్ అలీ రెయిన్‌కోట్‌ను చింపివేసి, పోలీసులను కిందపడేశారు. బండరాయితో దాడి చేసి వారిని హతమార్చేందుకు యత్నించారు. ఈ ఘటనపై మోర్తాడ్ పోలీసులు కేసు నమోదు చేసి, పటిష్టమైన సాక్ష్యాధారాలతో దర్యాప్తును పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితులకు శిక్ష ఖరారు చేశారు. ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగిస్తే చట్టం కఠినంగా ఉంటుందని ఈ తీర్పు హెచ్చరిస్తోందని సీపీ పేర్కొన్నారు.

## ఎస్సై ను సన్మానించిన గ్రామ పెద్దలు ముదిరాజ్ సంఘం నాయకులు

**నిజామాబాద్ కోటగిరి జులై 15(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో కొత్తపల్లి గ్రామ పెద్దలు ముదిరాజ్ సంఘం నాయకులు ఎస్సై జి. శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పరిచయాలు చేసుకొని పలు విషయాల పై చర్చించారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా సహాయ సహకారాలు కోటగిరి పోలీసు శాఖ ద్వారా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ మాజీ చైర్మన్ వెల్లంకి నారాయణరావు కోటగిరి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పి. సైదయ్య మాజీ ఏఎంసి డైరెక్టర్ కోటగిరి సుదర్శన్ ముదిరాజ్ సంఘం నాయకులు సాలూరి పెద్ద రాజన్న ఇట్టే గంగారం సతీష్ గణేష్ చలపతిరావు మురళి తదితరులు పాల్గొన్నారు



# సేవా కార్యక్రమాలతో కౌన్సిలర్ అశోక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 15(డీడీ9 వార్త):**

బోధన్ మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ గుమ్ముల అశోక్‌రెడ్డి జన్మదినాన్ని ఆయన అభిమానులు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు అనిల్‌రెడ్డి, విక్రం, జానీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా అల్పాహారాన్ని అందించారు. అశోక్‌రెడ్డి ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించి, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని అభిమానులు ఈ సందర్భంగా కోరుకున్నారు.




# ఐబీపీసీఎల్,ఆధ్వర్యంలో ఎస్ సి సి ఎల్,అధికారులకు స్వచ్ఛతా పఖ్వాడా అవగాహన.

- ప్రశంసించిన జి ఏం లు, డి.లలిత్ కుమార్, వెంకటయ్య,శ్రీనివాస్.

**డిడి9వార్త / రామగుండం జులై 16:**

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్ ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా పఖ్వాడా లో భాగంగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అధికారుల కోసం పరిశుభ్రత, పరిశుచితత్వం మరియు కార్యస్థల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని గోదావరి ఖని లోని ఇల్లందు క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్లు, డీజిల్ ఇన్‌ఛార్జీలు మరియు స్టోర్ ఇన్‌ఛార్జీలు సహా ఎస్ సి సి ఎల్,అధికారులు పాల్గొని స్వచ్ఛతా పఖ్వాడా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం చివరలో పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు మరియు పరిశుభ్రమైన పచ్చని కార్యస్థలం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసేందుకు మొక్కలు నాటే కార్యక్రమం కూడా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ సి సి ఎల్,జనరల్ మేనేజర్లు డి.లలిత్ కుమార్ (అర్జీ 1), బి.వెంకటయ్య (అర్జీ 2), ఎస్ . మధుసూదన్ (అర్జీ 3), ఎం . శ్రీనివాస్ (ఎస్ ఆర్ పి ) మరియు ఎన్ . రాధా కృష్ణ (ఏంఏం ) మాట్లాడుతూ బీపీసీఎల్ ఈ చొరవను ప్రశంసించారు. పరిశుభ్రతను పాటించడం మరియు సురక్షిత పని పద్ధతులను అనుసరించడం ఉద్యోగుల శ్రేయస్సుకు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. పరిశుభ్రత మరియు భద్రతను కాపాడటం ద్వారానే సమర్థవంతమైన కార్యకలాపాలు మరియు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, పరిశుభ్రత మరియు భద్రత కోసం సమయాన్ని వెచ్చించడం ఆరోగ్యకరమైన మరియు మరింత ఉత్పాదకత కలిగిన పని వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడుతుందని వారు నొక్కి చెప్పారు.

బీపీసీఎల్,రాష్ట్ర స్థాయి అధిపతి లక్ష్మిల్ చౌహాన్ మాట్లాడుతూ పరిశుభ్రత మరియు భద్రతను ప్రచారాలకు మాత్రమే పరిమితం చేయకుండా రోజువారీ పని సంస్కృతిలో భాగంగా మార్చుకోవాలని అన్నారు. ఎస్ సి సి ఎల్,కార్యస్థల పరిశుభ్రత మరియు భద్రతలో ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తోందని ప్రశంసించి, ఉద్యోగులు బాధ్యతాయుతమైన పద్ధతులను అవలంబిస్తూ కొనసాగాలని కోరారు.బీపీసీఎల్,చీఫ్ మేనేజర్ (మార్కెటింగ్) బి.రఘునాథ రావు మాట్లాడుతూ ఎస్ సి సి ఎల్,పరిశుభ్రత మరియు భద్రతలో స్థిరంగా మంచి పద్ధతులను ప్రదర్శిస్తోందని అన్నారు. స్వచ్ఛతా పఖ్వాడా ప్రచారం యొక్క లక్ష్యం అవగాహనను బలోపేతం చేయడం మరియు పరిశుభ్రమైన, సురక్షితమైన మరియు పచ్చని కార్యస్థలాలను నిర్వహించడానికి సామూహిక బాధ్యతను ప్రోత్సహించడమే అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడటమే కాకుండా కార్యస్థల ప్రమాణాలను మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ సి సి ఎల్,అధికారులు మొక్కలు నాటే కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ మరియు కార్యస్థల భద్రతను వారి వారి కార్యస్థలాల్లో ప్రోత్సహించడానికి తమ నిబద్ధతను మరోసారి చాటారు. బీపీసీఎల్ అధికారులు సింహాచలం, దీపక్, మరియు శివాజీ ఈ. కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తెలంగాణా మైనారిటీ హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా కన్వీనర్ గా సర్వర్ అహ్మద్

**ములుగు, జూలై 14, ఆదాబ్ హైదరాబాద్**

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశంలో ములుగు జిల్లాకు చెందిన ఎండి సర్వర్ అహమ్మద్ ను మైనారిటీ హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా కన్వీనర్ గా నియమించారు. మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ అబ్దుల్ వహాబ్ సాహెబ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా శ్రీ ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ గారు హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అదేవిధంగా మొహమ్మద్ మొహిబుద్దీన్ (టీఎస్ ఎంపీహెచ్‌ఎస్ హనుమకొండ జిల్లా కన్వీనర్), హమీద్ షరీఫ్ (వరంగల్ జిల్లా కన్వీనర్), అజీజ్ మిర్జా కాంగ్రెస్ మైనారిటీ సెల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, సర్వర్ మోహిఉద్దీన్ ( టీఎస్ ఎంపీహెచ్‌ఎస్ సలహాదారు), జనాబ్ ఖాదర్ అలీ బాబా సాహెబ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మైనారిటీల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, గోమాత ఆవు ను జాతీయ జంతువు గా ప్రకటించాలి.. సామాజిక ఐక్యతను పెంపొందించడం, సమాజ సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడం వంటి ముఖ్యమైన అంశాలపై ఈ సమావేశంలో అర్థవంతమైన చర్చలు జరిగాయి. ఇలాంటి ముఖ్యమైన రాష్ట్ర సమావేశంలో పాల్గొనడం నాకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను.



# రామగిరి మండల ప్రైవేట్ పాఠశాలలపై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తాం.

- టీచర్ల శ్రమను దోచుకుంటున్న స్కూల్ యజమాన్యాలు.
- బిజెపి ఎంపిటిసి ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలమూరు శ్రీనివాస్.

**డిడి9వార్త / పెద్దపల్లి జులై 16:**

రామగిరి మండలం లో ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల శ్రమ దోపిడీ ఆగాలి - కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ తప్పనిసరిగా అమలు చేయాలి ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న అనేక మంది ఉపాధ్యాయులు తీవ్ర శ్రమ దోపిడీకి గురవుతున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. విద్యార్థుల నుంచి వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, అదే పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మాత్రం కనీస వేతనాలు కూడా చెల్లించకపోవడం దారుణం. రోజంతా కష్టపడి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు, కొన్ని చోట్ల కాంట్రాక్ట్ కార్మికుల కంటే కూడా తక్కువ వేతనాలు చెల్లించడం సిగ్గుచేటు. అనేక పాఠశాలల్లో ఉద్యోగులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించకపోవడం కార్మిక చట్టాల ఉల్లంఘనగా పరిగణించాల్సిన అంశం. ప్రైవేట్ పాఠశాలలపై పర్యవేక్షణ చేయాల్సిన ఎంఈఓ (ఏం ఈ ఓ ), డీఈఓ (డి ఈ ఓ ) అధికారులు ఇటువంటి అంశాలపై సమర్థంగా స్పందించకపోవడం వల్ల యాజమాన్యాలు మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలు, ఆ ఆదాయానికి తగిన విధంగా ఉపాధ్యాయులకు గౌరవప్రదమైన వేతనాలు ఎందుకు చెల్లించడం లేదో అధికారులు విచారించాలి.

ప్రభుత్వం వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి: ప్రైవేట్ ఉపాధ్యాయులకు కనీస వేతనాలు అమలు చేయాలి. పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలి.అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై సమగ్ర విచారణ జరపాలి. కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతను కల్పించాలి ఉపాధ్యాయుల శ్రమను దోచుకుంటూ విద్యను వ్యాపారంగా మార్చే ధోరణి వెంటనే ఆగాలి. ప్రైవేట్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని మేము బలంగా డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో మొలుమూరి శ్రీనివాస్బీ జేపీ ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు, పెద్దపల్లి సెంటనర్ కాలనీ టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్. తదితరులు పాల్గొన్నారు.



# ములుగు ఎస్పీని కలిసిన రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్

- మిల్లర్ల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వినతి

**ములుగు, డీ డీ 9వార్త :**

ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామ్నాథ్ ఐపిఎస్ ను రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో మిల్లర్లు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా రైస్ మిల్లర్లు ఎస్పీకి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడంతోపాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ... 20252026 రబి సీజన్లో ములుగు జిల్లాలోని మిల్లుల కెపాసిటీకి మించి ధాన్యాన్ని ఓపెన్ స్టోరీల్లో చేయడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు సైతం పర్యవేక్షణ చేస్తూ బలవంతంగా ధాన్యాన్ని దిగుమతి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం బియ్యం తీసుకోకపోవడంతో ఎఫ్సీఐలో గోదాములు లేకపోవడం మూలంగా తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమయం గడుస్తున్న కొద్దీ ధాన్యంలో నాణ్యత లోపించి డిష్ కలర్ డామేజ్ అధికమైపోతూ దాన్యంలో వెయిట్ లాస్ ఏర్పడుతుందని, దీంతో తాము నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల భవిష్యత్తులో మిల్లర్లు నష్టపోయి ప్రభుత్వానికి బాకీ పడితే అలాంటి సమయంలో తమపై ఎటువంటి క్రిమినల్ చర్యలు తీసుకోవద్దని ఆయన కోరారు. ఎస్పీ సైతం సానుకూలంగా స్పందించి మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎలగందుల మోహన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ పాల్గొన్నారు.



# సుందిళ్లలో ఘనంగా ప్రారంభమైన "రీబర్త్" మినీ మూవీ చిత్రీకరణ.

**డిడి9వార్త / రామగుండం జులై 16:**

ఆసవి క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న "రీబర్త్" మినీ మూవీ చిత్రీకరణ బుధవారం సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా ప్రారంభమైంది.ఈ చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న సర్పంచ్ నరహరి క్లాప్ కొట్టి చిత్రీకరణను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మంచి సందేశంతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులను ఆలోచింపజేసేలా ఉండాలని ఆకాంక్షించారు.

సమాజానికి ఉపయోగపడే విలువలు, మానవీయ భావోద్వేగాలు, జీవితం పట్ల కొత్త దృక్పథాన్ని ప్రతిబింబించే కథాంశంతో "రీబర్త్" రూపొందుతోంది. కథలోని భావోద్వేగాలు, సస్పెన్స్, సందేశాత్మక అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా దర్శకుడు ప్రత్యేక శ్రద్ధతో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

ఈ చిత్రంలో అమేజింగ్ స్టార్ అశోక్ వేముల మరియు జక్కని శ్రీలత నేత ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

**సాంకేతిక విభాగం:**

కథ: అశోక్ వేముల
దర్శకుడు: కొత్తూరు ప్రసాద్ చారి
సంగీత దర్శకులు: రాజు కిరణ్, వరికుప్పుల యాదగిరి
ఛాయాగ్రాహకుడు (డి ఓ పి ): దేవా
మేకప్: అంజిబాబు
సాహిత్యం: మూలశంకర్, వరికుప్పుల యాదగిరి
కోడైరెక్టర్: రతన్

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేందర్, దేవస్థానం చైర్మన్ సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ సదానందం, సదాశివ ఫౌండేషన్ బాధ్యులు శ్రావణ్ కుమార్, నూక రమేష్ , కొండ సమ్మయ్య, సుధాకర్ రావు, ప్రముఖ నటీనటులు, నిర్మాతలు, దర్శకులు, సాంకేతిక నిపుణులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు.చిత్రబృందం మాట్లాడుతూ, "రీబర్త్" ప్రేక్షకులకు వినోదంతో పాటు ఆలోచింపజేసే సందేశాన్ని అందించే చిత్రంగా నిలుస్తుందని, త్వరలోనే చిత్రీకరణ పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.



# రాజేశ్వరరావు పల్లెలో ఘనంగా సింధుజ సారీ ఫంక్షన్

- కుమారి సింధుజ సారీ ఫంక్షన్‌లో కుటుంబ సమేతంగా పాల్గొన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు తవిటి దిలీప్ కుమార్ ముదిరాజ్

**డీ డీ 9వార్త, ములుగు**

కుమారి సింధుజ సారీ ఫంక్షన్ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ఆమెకు హృదయపూర్వక ఆశీస్సులు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు, రాజేశ్వరరావు పల్లె ముదిరాజు కు, మత్స్య సహకార సంఘం చైర్మన్ ములుగు జిల్లా అధ్యక్షులు తవిటి దిలీప్ కుమార్ ముదిరాజ్ తెలిపారు. ఈ శుభ సందర్భంగా కుమారి సింధుజ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, విద్యా-ఉద్యోగ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, జీవితంలో ప్రతి అడుగులో విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ వేడుకను ఘనంగా నిర్వహించిన కుటుంబ పెద్దలకు, బంధుమిత్రులకు, శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కుటుంబం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరిస్తాం

- ఎమ్మార్పీఎస్ టీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య

**డీ డీ 9 వార్త, ములుగు**

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు తమ వంతుగా సహకరిస్తామని ఎమ్మార్పీఎస్ పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య అన్నారు. ఇటీవల ములుగు పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ఓ గా నియామకమైన ఎస్. వెంకటేష్ ను ఆయన బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి పూల గుచ్చం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల ను కాపాడడంలో ములుగు పోలీసులు రాష్ట్రంలోనే ముందంజలో ఉన్నారని ఆయన తెలిపారు.




# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష.

**డిడి9వార్త / రామగుండం జులై 16:**




రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి . రాజేశ్వర రావు ఆధ్వర్యంలో డ్రంక్&డ్రైవ్ లో దొరికిన 11 వ్యక్తిని, సెకండ్ అడిషనల్ కోర్ట్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, శ్రీనిజ కోహిర్కర్ ముందు హాజరుపరుచగా 9 మంది కి 15500 రూపాయల ఫైన్ వేయడం జరిగింది ఇద్దరు వ్యక్తులకు ఒకరికి ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న ఒక వ్యక్తికి 01 రోజు జైలు శిక్ష విధించారు. మరొకరు వ్యక్తికి ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది. సీఐ మాట్లాడుతూ వాహనం మద్యం తాగి వాహనం నడప రాదని నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుంది . మరియు వాహానానికి సంబంధించిన పత్రములు మరియు టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మరియు రాంగ్ రూట్లో వెళ్లరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహానాన్ని అతివేగంగా నడపరాదని సిఐ తెలియజేయడం జరిగింది.

# ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం అందుకున్న 'కుంట రామన్న'.

**డిడి9వార్త / రామగుండం జులై 16:**

జన సాహిత్య అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో వివిధ రంగాల విశిష్ట సేవలు అందించిన నిష్ణాతులైన ప్రముఖులకు సన్మానాలు, అవార్డులు, బిరుదులు అందజేశారు. అందులో భాగంగా గోదావరి ఖని కి చెందిన రామగుండం మండలంలోని ఎంపీపీఎస్, బిథర్మల్ పాఠశాలలో ఎస్ జి టి సీనియర్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న 'కుంట రామన్న'ను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి మంగళవారం ముఖ్య అతిథులు మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య చేతుల మీదుగా జ్ఞాపిక, మెమొంటో, పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గత 24 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, అంతకుముందు 12 సంవత్సరాలుగా గోదావరిఖని లోని వివిధ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసి ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది మరెందరికో మార్గదర్శకులుగా నిలిచిన కుంట రామన్న వక్తలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కుంట రామన్న శిష్యులు పూర్వ విద్యార్థులు చిగురు మామిడి మండల ఎమ్మార్వో ముద్దసాని రమేష్, గోదావరిఖని సింగరేణి వైద్యశాల జనరల్ సర్జన్ డాక్టర్ సందీప్, జగిత్యాల సిఐ ఎం శ్రీధర్, చిట్యాల హెడ్ కానిస్టేబుల్ సురేష్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, ఇన్కమ్ టాక్స్ అధికారి వెల్లే రాజ్ కుమార్, లెక్చరర్లు దుర్గం కృష్ణ, గంగాధర గీత, సంగీత, బ్యాంకు అధికారులు పెంట మహేందర్, బూడిద రమేష్, గుజ్జుల సతీష్, ముత్తునూరి సమ్మయ్య, శ్రీధర్, అల్లం దేవేందర్ రెడ్డి, ఓంకార్, కొండపర్తి రమేష్, మెరుగు హరికృష్ణ లు ప్రత్యేకంగా శుభాకాంక్షలు, హర్షం వ్యక్తం చేసి అభినందించారు.




# ఘనంగా జరిగిన మనోజ్ఞ సారీ ఫంక్షన్

- **హాజరైన రాజకీయ ప్రముఖులు**

**డీ డీ 9 వార్త, ములుగు**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బూరుపేట గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో వెంకటస్వామి చారి సృజన ల కుమార్తె మనోజ్ఞ సారీ ఫంక్షన్ బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారై కుమారి మనోజ్ఞను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కడవెండి తిరుపతి, వెంకటేశ్వర గోల్డ్ షాప్ యజమాని రమేష్, చక్రవర్తి పల్లి సిఏ భర్త సతీష్, సీసీ ఐలయ్య, రామగిరి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, బస్వోజు క్రాంతి చారి తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కలకు అండగా టేస్టీ రెస్టారెంట్ యాజమాన్యం

- **ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(జూలై15):**

పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో మొగిలిగిద్ద గ్రామంలో హోటల్ టేస్టీ రెస్టారెంట్ యాజమాన్యం మరోసారి ఆదర్శంగా నిలిచింది. తమ రెస్టారెంట్ లో పనిచేస్తున్న కార్మికులకు అండగా నిలుస్తూ మూడో ఇందిరమ్మ ఇంటికి రూ. 1 లక్ష సొంత నిధులతో పైకప్పు (స్లాబ్) వేయించింది. మొగిలిగిద్ద గ్రామానికి చెందిన మున్నూరు శేఖర్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటి నిర్మాణం పూర్తి చేయలేని పరిస్థితిలో ఉండగా, హోటల్ టేస్టీ రెస్టారెంట్ యాజమాన్యం భరోసా కల్పించి నిర్మాణానికి చేయూతనిచ్చింది. తమ వద్ద పనిచేస్తున్న ముగ్గురు కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సహకరిస్తూ, ఇప్పటికే రెండు ఇళ్లకు సహాయం అందించగా, మూడో ఇంటికి రూ. 1 లక్ష సొంత ఖర్చుతో స్లాబ్ వేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. పేద కుటుంబాలకు తమ వంతు సామాజిక బాధ్యతగా సహాయం అందిస్తున్న హోటల్ టేస్టీ రెస్టారెంట్ యాజమాన్యాన్ని, 5వ వార్డు సభ్యుడు ఠాకూర్ అమృత్ సాగర్, కోట్ల రవిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మొగిలిగిద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు..



# ఏఐటీయుసి పై విమర్శలు మానుకోవాలి.

- **రియాజ్ అహ్మద్ నోరు అదుపులో పెట్టుకో - సహించం.**
- **కవ్వంపల్లి స్వామి, కేంద్ర కార్యదర్శి, ఏఐటియుసి.**

**డిడి9వార్త / రామగుండం జులై 16:**

సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి, పై అనవసర విమర్శలు చేయడం రియాజ్ అహ్మద్ మానుకోవాలని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ కవ్వంపల్లి స్వామి హెచ్చరించారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో ఇప్పటి వరకు జరిగిన 7 సార్ల గుర్తింపు సంఘం ఎన్నికల్లో 4 సార్లు ఏఐటియుసి గెలిచిందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో అగ్రిమెంట్ లు చేసిన చరిత్ర ఏఐటియుసి కి ఉందని అన్నారు. సింగరేణిలో 7వ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఒక్క ఏరియాలో కూడా గెలవని హెచ్ ఎం ఎస్, యూనియన్ కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి నాయకుల పై రియాజ్ అహ్మద్ వ్యక్తిగత దూషణలకు దిగడం సరైనది కాదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ లో ఎం.పి గా, ఎమ్మెల్సీ గా ఉండగా, , టిబిజికెఎస్ లో గౌరవ అధ్యక్షురాలిగా 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కవిత సింగరేణి కార్మికులకు, సింగరేణికి ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు.బిభపార్టీ నుంచి బయటకు వచ్చి తెలంగాణ రక్షణ సేన పార్టీ పేరుతో, హెచ్ ఎం ఎస్ కు గౌరవ అధ్యక్షురాలిగా ఉంటున్న కవిత వల్ల సింగరేణికి, కార్మికులకు ఒరిగేది ఏమీ లేదన్నారు.సింగరేణిలో ఏఐటియుసి అధికారంలో ఉన్నా, లేకున్నా నిరంతరం బాయి బాట పడుతుందని, కార్మికుల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి, యాజమాన్యం, ప్రభుత్వం మెడలు వంచి ఎన్నో హక్కులు సాధించిన సంఘం అని ఆయన తెలిపారు.
హెచ్ ఎం ఎస్ యూనియన్ "బాయి బాట" పేరుతో కవితను సింగరేణిలో తిప్పి ఏఐటియుసి పై విమర్శలు చేయడం వల్ల కార్మికులు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. ఇకనైనా హెచ్ ఎం ఎస్ రియాజ్ అహ్మద్ ఏఐటియుసి పై విమర్శలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్ సిర్ర మల్లికార్జున్, నాయకులు ఎర్ర గొల్ల చేరాలు, పడాల కనకరాజు.తదితరులు పాల్గొన్నారు.



# దళిత క్రైస్తవ గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

- **రాజ్యాంగ హక్కుల సాధన సమితి మహబూబ్నగర్ జిల్లా సలహాదారులు మిట్టు టైటాస్,సురేందర్,డేవిడ్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(జూలై15):**

దళిత క్రైస్తవ గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయగలరని రాజ్యాంగ హక్కుల సాధన సమితి మహబూబ్ నగర్ జిల్లా సలహాదారులు మిట్టు టైటాస్,సురేందర్,డేవిడ్ అన్నారు. బుధవారం నాడు షాద్ నగర్ పట్టణంలోని ఎం బి చర్చిలో క్రైస్తవ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17 వతేదీన మహబూబ్ నగర్ జిల్లాలోని జె జె ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు నిర్వహించే దళిత క్రైస్తవ గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయగలరనివివరించారు. ఐక్యమత్యంతో కలిసి క్రైస్తువులంతా హక్కులు సాధించుకోవాలని తెలిపారు. క్రైస్తవ్యంలోకి మారిన ఎస్సిలకు ఎస్సి హోదా కల్పించాలని అన్నారు. అంతేకాకుండా నిత్యం క్రైస్తవులపైన నిరంతరం జరిగే దాడులను అరికట్టేందుకు చర్యలుతీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సభకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ,ఎంపీ మల్లురవి, బిఆరెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ,ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు దేవయ్య,అభిషేక్ అబ్రహం ,స్వామిదాస్,జోసఫ్ ఫ్రాంక్లిన్,తిమోతి,కృష్ణపాల్,ఐజాక్,రవితేజ, మల్లేష్,పీటర్,రవి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.






# మల్లంపల్లి లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహణ

- **బిజెపి బలోపేతానికి కృషి చేయాలి**
- **మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైకానీ మహేందర్ యాదవ్**

**డీ డీ 9వార్త, ములుగు**

ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు బైకానీ మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లంపల్లి మండల ఇన్‌చార్జి, జిల్లా ఉపాధ్యక్షులు జీనుకాల కృష్ణాకర్ రావు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.
ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం మూడో దశకు చేరుకుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి బీఎల్‌టూ (BLA2) పూర్తి స్థాయిలో సహకరించి, అవసరమైన ఫారాలను నింపించి సంబంధిత బీఎల్‌ఓ (BLO)లకు అందజేయాలని కోరారు.
ఈ సమావేశంలో పార్టీ మండల మోర్చాలకు నూతన అధ్యక్షులను ప్రకటించారు. ఎస్టీ మోర్చా మండల అధ్యక్షునిగా మాలోతు బాలాజీ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షునిగా మార్శెట్టి రాజేందర్ నియమితులయ్యారు.
అదేవిధంగా రైతుల సమస్యలపై స్పందించిన జీనుకాల కృష్ణాకర్ రావు గారు, కేంద్ర ప్రభుత్వం యూరియాను నేరుగా రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం యాప్ విధానాన్ని అమలు చేయడం వల్ల రైతులు అనవసర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండిగా వెంకన్న, గాదం కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ గౌడ్ రేగూరి రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మచ్చిక రవి, బండి బాబు, కొండ యుగంధర్, మండల ప్రధాన కార్యదర్శి ఎండిగా రాజు, మండల కార్యదర్శి పోతరాజు సంపత్, గొట్టిముక్కల నరేష్ శర్మ, రాగుల శ్రీకాంత్, గుంటుక సురేష్,మాలోత్ యాకుబ్ బయ్యా రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి.

- **సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు.**
- **పార్టీ కోసం కష్టపడే నాయకులకు,కార్యకర్తలకు అండగా ఉంటాం.**
- **రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలి.**
- **ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.**

**డిడి9వార్త / పెద్దపల్లి జులై 16:**

మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జి (వజ్రేశ్) జంగయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై నాయకులు,కార్యకర్తలకు పలు సూచనలు చేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .ముందుగా పలువురు నాయకులు గజమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు...ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరు కావడం జరిగిందని అలాగే మేడ్చల్ నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.. రాష్ట్రలో సింగిల్ విండో చైర్మన్ల నియామకం జరుగుతున్న నేపథ్యంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం లోని నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకొని వారి ఏకాభిప్రాయం ప్రకారమే 6 సింగిల్ విండో చైర్మన్ల, డైరెక్టర్ల నియామకంపై పేర్లను స్వీకరించి పార్టీ అధిష్టానానికి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అలాగే నాయకులు,కార్యకర్తల అభిప్రాయం ప్రకారమే నియామకం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా నియామక పక్రియ చేపట్టాలని సూచించడం జరిగిందని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టంగా ఉండటంతో కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి మేడ్చల్ కార్పొరేషన్ పై పెట్టి రానున్న రోజుల్లో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 90% గెలిపించే విధంగా కృషి చేయాలని నాయకులను కోరారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెల్లడం జరుగుతుంది అలాగే మేడ్చల్ నియోజకవర్గం లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అలాగే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి,మున్సిపల్ చైర్పర్సన్ శిరీషకృష్ణ రెడ్డి మరియు కార్పొరేటర్లు, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పినపాక నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..

- **రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతి.**

**మణుగూరు.జూలై 15 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHCs), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది, మౌలిక వసతులు, వైద్య పరికరాలు, నిధులను అత్యవసరంగా మంజూరు చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను బుధవారం నాడు హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పినపాక నియోజకవర్గం గిరిజన, అటవీ, గ్రామీణ మరియు పారిశ్రామిక ప్రాంతాలతో కూడిన ప్రత్యేక నియోజకవర్గమని, వేలాది మంది ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపైనే ఆధారపడి వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. అయితే వైద్యులు, నిపుణులైన స్పెషలిస్టులు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది కొరతతో పాటు పలు ఆసుపత్రుల్లో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో మణుగూరు 100 పడకల ఏరియా ఆసుపత్రి, బూర్గంపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (CHC), మణుగూరు, గుండాల, కరకగూడెం, మొరంపల్లి బంజర, ఆళ్లపల్లి, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను మంత్రికి అందజేశారు.ఈ ప్రతిపాదనల్లో వైద్యులు, స్పెషలిస్టులు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్లు, ఇతర సిబ్బంది ఖాళీల భర్తీ, ఐసీయూ, చిన్నారుల వార్డు, ఓపీ షెడ్, బయోమెడికల్ గదులు, అదనపు పడకలు, అంబులెన్స్, మార్చురీ వాహనం, వైద్య పరికరాల ఏర్పాటు, సబ్ సెంటర్ల భవనాలు, కాంపౌండ్ వాల్స్, పెండింగ్‌లో ఉన్న హెచ్‌డీఎస్ నిధుల విడుదల, అవసరమైన చోట పీహెచ్‌సీలను సీహెచ్‌సీలుగా అప్‌గ్రేడ్ చేయడం వంటి అంశాలను చేర్చారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సమర్పించిన ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి, అవసరమైన పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరు చేసి అన్ని ఆసుపత్రులను బలోపేతం చేయాలని ఎమ్మెల్యే మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు.మంత్రి ఈ ప్రతిపాదనలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.



# వైకల్యం చదువుకు అడ్డుకాదు...చేయూతనిచ్చిన ప్రతి చేతిలోనూ... రేపటి తరాన్ని నడిపించే ఆత్మవిశ్వాసం కనిపిస్తుంది- ఎమ్మెల్యే జారే

**అశ్వరావుపేట:జూలై 15(డిడి 9వార్త)**

అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS) నందు విద్యాశాఖ సమగ్ర శిక్ష, తెలంగాణ మరియు అలింకో (ALIMCO) వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగ విద్యార్థులకు సహాయక ఉపకరణాల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 5 మండలాల దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 54 మంది దివ్యాంగ విద్యార్థులకు సుమారు 5 లక్షల రూపాయల విలువ గల వినికిడి యంత్రాలు, వీల్ ఛైర్లు మరియు ఇతర అవసరమైన సహాయక ఉపకరణాలను అందజేయడం జరిగింది, విద్యార్థులు తమ వైకల్యాన్ని అధిగమించి, విద్యాభ్యాసంలో ముందడుగు వేయాలనే సత్సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి కూడా సరైన వసతులు లేక చదువుకు దూరం కాకూడదన్నదే తమ ఉద్దేశమన్నారు.

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి విద్యాశాఖ, సమగ్ర శిక్షా సిబ్బంది మరియు అలింకో సంస్థ చేస్తున్న కృషిని ఎమ్మెల్యే జారే అభినందించారు. ఈ ఉపకరణాలు విద్యార్థుల రోజువారీ పాఠశాల జీవితాన్ని సులభతరం చేసి, వారు సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి



దోహదపడతాయని పేర్కొన్నారు.

భవిష్యత్ తరాలకు మేలు చేకూర్చే ఇలాంటి మరిన్ని వినూత్న సామాజిక కార్యక్రమాలను నియోజకవర్గంలో నిరంతరం కొనసాగిస్తామన్నారు,ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు,జిల్లా నాయకులు తుమ్మ రాంబాబు,మండల అధ్యక్షులు చిన్నంశెట్టిసత్యనారాయణ, దమ్మపేట అశ్వరావుపేట మండలలా ఎంఈఓ లు విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు మరియు ప్రజాప్రతినిధుల తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు....

# క్షయ రోగుల ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యం ..

- **జాతీయ క్షయ రోగి వ్యయ సర్వే విజయవంతం..**

**జూలై15 డిడి 9 వార్త వెంకటాపురం.**

జాతీయ క్షయ రోగి వ్యయ సర్వే (National TB Patient Cost Survey) కార్యక్రమంలో భాగంగా ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, వెంకటాపురంలో క్షయ రోగుల వ్యయ సర్వే విజయవంతంగా నిర్వహించారు.

ఈ సర్వేను ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO)కు చెందిన ఎన్‌టీఈపీ తెలంగాణ కన్సల్టెంట్ డా. బ్లెస్సి పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల మేరకు క్షయవ్యాధి చికిత్స పొందుతున్న రోగులు, వారి కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారానికి సంబంధించిన వివరాలను సేకరించారు. ఇందులో వైద్య ఖర్చులు, ప్రయాణ వ్యయం, పౌష్టికాహారానికి అయ్యే ఖర్చులు, ఉపాధి కోల్పోవడం వల్ల కలిగే ఆర్థిక నష్టం తదితర అంశాలను నమోదు చేశారు.

ఈ సందర్భంగా డా. బ్లెస్సి మాట్లాడుతూ, జాతీయ క్షయ రోగి వ్యయ సర్వే ద్వారా సేకరించిన సమాచారం క్షయ రోగులకు అందించే సామాజిక రక్షణ, పౌష్టికాహార సహాయం మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

అనంతరం వెంకటాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) వైద్యాధికారి డా. పృథ్వీతో సమావేశమై క్షయ వ్యాధి నివారణ చర్యలు, రోగుల చికిత్స వివరాలు, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న క్షయ నిర్ధారణ పరీక్షలు, సంబంధిత రికార్డులను పరిశీలించి సమాచారాన్ని సేకరించారు.

ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఎన్‌టీఈపీ తెలంగాణ కన్సల్టెంట్ డా. బ్లెస్సి, సీహెచ్‌సీ వెంకటాపురం వైద్యాధికారి డా. పృథ్వి, వైద్య సిబ్బంది కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, గణేష్, రాజేష్, భారతమ్మ, పార్వతితో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# జిల్లా వైద్యాధికారుల ఆకస్మిక తనిఖీలు

- **పీహెచ్‌సీలలో ఆరోగ్య కార్యక్రమాల సమీక్ష**

**మంగపేట జూలై 15డీడీ 9 వార్త**

జిల్లాలో ప్రభుత్వ ఆరోగ్య సేవల అమలును పరిశీలించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బుధవారం పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (PHCs) ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (DM&HO) డా. గోపాల్ రావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (Dy. DM&HO) డా. సుధీర్, డా. క్రాంతికుమార్, పీవో (NCD) డా. రంజిత్, పీవో (NTEP) డా. రవితేజ బృందంగా ముందుగా చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అనంతరం బ్రాహ్మణపల్లి, తర్వాత మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు.

తనిఖీల సందర్భంగా ఆయా ఆరోగ్య కేంద్రాల్లో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అనంతరం చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో అధికారులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు, కార్యక్రమాల సమీక్షలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# భద్రాచలం ఏరియా ఆసుపత్రిపై బీఆర్ఎస్ రణభేరి

- **ప్రజా ఆరోగ్యంతో చెలగాటం-- నియోజకవర్గ ఇన్చార్జ్ రావులపల్లి రాంప్రసాద్**
- **సూపర్ స్పెషాలిటీగా మార్చాలి-- టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మానే రామకృష్ణ**

**భద్రాచలం, జూలై 15 డిడి 9 వార్త**

నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు వైద్య సంజీవనిగా నిలుస్తున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రి సమస్యల వలయంలో చిక్కుకుందని, దీన్ని ప్రభుత్వమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శ్రేణులు సమరభేరి మోగించాయి. ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద బుధవారం పార్టీ నాయకులు చేపట్టిన నిరసన దీక్ష ఉద్రిక్తంగా మారింది. వైద్యుల కొరత, సిబ్బంది లేమి, మౌలిక వసతుల లోపంతో రోగులు అల్లాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు మండిపడ్డారు.

**ప్రజా ఆరోగ్యంతో**

**చెలగాటం: రావులపల్లి రాంప్రసాద్**

ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ.. "భద్రాచలం ఆసుపత్రిపై ఆ చుట్టుపక్కల నాలుగు రాష్ట్రాల గిరిజనులు ఆధారపడి ఉన్నారు. కానీ, నేడు ఆసుపత్రిలో కనీస వైద్య సౌకర్యాలు లేక ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. వెంటనే ఖాళీగా ఉన్న వైద్య, పారా మెడికల్ పోస్టులను భర్తీ చేయాలి. అధునాతన వైద్య పరికరాలను అందుబాటులోకి తేవాలి" అని డిమాండ్ చేశారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు.

**సూపర్ స్పెషాలిటీగా మార్చాలి: మానే రామకృష్ణ**

సీనియర్ నాయకుడు మానే రామకృష్ణ మాట్లాడుతూ, భద్రాచలం ఆసుపత్రిని కేవలం ఏరియా ఆసుపత్రిగానే కాకుండా, సూపర్ స్పెషాలిటీ స్థాయికి అభివృద్ధి చేయాలని కోరారు. నిరంతర నిర్లక్ష్యం వీడి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. సమస్యలు తక్షణమే పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు తిప్పన సిద్ధులు, మాజీ జడ్పీటీసీ గుండు శరత్‌బాబు, పూనెం వీరభద్రం, పాయం రవివర్మ, యశోద నగేశ్, దాసరి శేఖర్‌తో పాటు బీఆర్ఎస్ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం-- ట్రాఫిక్ ఎస్సై తిరుపతి రావు

- **హెల్మెట్, లైసెన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్‌పై వాహనదారులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఎస్సై**

**భద్రాచలం జూలై 15 (డిడి9 వార్త)**

రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా భద్రాచలం పోలీసులు బుధవారం పట్టణంలో ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని కూనవరం రోడ్డు, అటవీ శాఖ కార్యాలయం ఎదురుగా ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు ఈ డ్రైవ్‌ను నిర్వహించారు.

నిబంధనల ఉల్లంఘనపై కొరడా..

వాహన తనిఖీల్లో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై పోలీసులు నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పాటించని వాహనదారులకు చలానాలు విధించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా కఠిన హెచ్చరికలు జారీ చేశారు.

ప్రజల భద్రతే మా ప్రాధాన్యత: ఎస్ఐ తిరుపతి

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ.. “ప్రజల ప్రాణ భద్రత కోసమే ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తున్నాం. వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలి. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌ను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలి. మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణం కావద్దు” అని సూచించారు. నిబంధనలను పాటించడం ద్వారా రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జనగాంకు విద్యాసంస్థలు, పరిశ్రమలు కావాలి: బిర్రు ఇస్తారి

**జనగామ జులై 15(డిడి 9 వార్త )**



జనగాం జిల్లాలో విద్య, ఉపాధి అవకాశాలు తక్కువగా ఉండటంతో యువత ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి అన్నారు. జనగాంకు కేంద్రీయ విద్యాలయం, నవోదయ, ఏకలవ్య పాఠశాలలు మంజూరు చేయాలని కోరారు. లింగాల ఘనపూర్ మండలం కళ్లెంలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# నేడు మణుగూరుకు నలుగురు రాష్ట్ర మంత్రుల రాక..

- **మంత్రుల పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..**
- **పార్టీ శ్రేణులకు, ప్రజలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపు.**

**మణుగూరు.జూలై 15 (డి డి 9వార్త)**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మరియు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లు నేడు (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో పర్యటించనున్నారు. ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్ లో బయలుదేరి ఉదయం 10.15 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సీతారామ ఎత్తిపోతల పథకం ఆఫ్ టేక్ పాయింట్ కు చేరుకుని ఉదయం 10.30 గంటల నుండి 11.30 గంటల వరకు ప్రాజెక్టు పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రుల బృందం మన నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు, మారెళ్లపాడు, అలాగే సీతమ్మ బ్యారేజి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. అనంతరం ఈ ప్రాజెక్టుల పురోగతిపై నీటిపారుదల (ఇరిగేషన్) శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి, పనులను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన దిశానిర్దేశం చేయనున్నారు.

ప్రాజెక్టుల పర్యవేక్షణ కోసం నలుగురు మంత్రులు వస్తున్న ఈ పర్యటన మన ప్రాంతానికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. కావున, పినపాక నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు ప్రజలు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రులకు ఘన స్వాగతం పలికి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.



# రాయల చంద్రశేఖర్ ఆశయ సాధనకు ఉద్యమించాలి

- **- సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కె. రంగారెడ్డి పిలుపు**

**భద్రాచలం, జూలై 15 (డిడి9 వార్త)**

రైతాంగ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన అమర రైతు ఉద్యమ నాయకుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగిస్తూ, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత బలోపేతం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కె. రంగారెడ్డి పిలుపునిచ్చారు.

రాయల చంద్రశేఖర్ రెండో వర్ధంతి సందర్భంగా బుధవారం భద్రాచలం డివిజన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారుతున్నా రైతుల జీవన పరిస్థితుల్లో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్త రైతు ఉద్యమాల్లో, ముఖ్యంగా ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక పోరాటంలో చంద్రశేఖర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.

ఎమర్జెన్సీ అనంతరం పార్టీ పిలుపు మేరకు రైతు, కూలీ ఉద్యమాల్లో అలుపెరగక పోరాడారని, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర నాయకుడిగా, ఆ తర్వాత సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మరణం రైతాంగ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ నెల 16న ఖమ్మంలోని రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కల్పనక్క, దాసరి సాయన్న, మునిగేల శివప్రశాంత్, ప్రణయ్, శాంతక్క, సరళ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ ఫలాలను క్షేత్రస్థాయిలో విద్యార్థులకు చేర్చాలి. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.సిద్ధార్థ రెడ్డి

**ములుగు, డీ డీ 9వార్త**

ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు మోడల్ స్కూల్ బండారుపల్లి యందు మూడు రోజులుగా నిర్వహించబడినటువంటి హిందీ, ఫిజికల్ సైన్స్ మరియు ఇంగ్లీష్ ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం రోజున ముగియడం జరిగింది.

పిఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లి యందు ముగింపు సమావేశానికి హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి మరియు శిక్షణ తరగతుల కోర్స్ డైరెక్టర్ ఏ సిద్ధార్థ రెడ్డి గారు మాట్లాడుతూ మూడు రోజులపాటు నిర్వహించబడినటువంటి శిక్షణలో ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, శిక్షణ తరగతులకు ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందని, శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి పాఠశాలలో అమలు చేయాలని, విద్యార్థులకు శిక్షణ ఫలాలను అందేలా కృషి చేయాలని వారు అన్నారు. మరియు ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థి అమ్మ పేరుపై ఒక మొక్క నాటేలా ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడంతోపాటు విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా, తద్వారా విద్యార్థి సర్వతో అభివృద్ధికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల కోర్స్ కోఆర్డినేటర్ బి శ్యామ్ సుందర్ రెడ్డి, టాస్ మరియు ఉల్లాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణబాబు, సెంటర్ ఇన్చార్జ్ సింగారపు దేవకి, రిసోర్స్ పర్సన్లు రంజిత్, చెంచయ్య, శ్రీరంగం, అనిల్ లతో పాటుగా వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



DD9 వార్త
తెలుగు దినపత్రిక

DD9 Vaartha

గురువారం
16-07-2026
హైదరాబాద్

## మాదక ద్రవ్యాల వ్యసనాలకు స్వస్తి....నవజీవనానికి నాంది

- **వ్యసనాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు**
- **డీ-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన డీఎస్పీ అరుణ్ కుమార్**

**భద్రాచలం, జూలై 15 డిడి9 వార్త**

మాదక ద్రవ్యాలు, మద్యం వంటి వ్యసనాలకు బానిసలైతే వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ వ్యవస్థే ఛిన్నాభిన్నమవుతుందని భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం భద్రాచలంలోని స్థానిక డీఅడిక్షన్ సెంటర్‌ను ఆయన పట్టణ సీఐ నాగరాజుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ చికిత్స పొందుతున్న బాధితులతో ముచ్చటించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డీఎస్పీ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై బాధితులకు వివరించారు. వ్యసనాల వల్ల సమాజంలో గౌరవం కోల్పోవడమే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చికిత్స పూర్తి చేసుకున్న వారు పాత అలవాట్లను పూర్తిగా వీడి, ఆత్మవిశ్వాసంతో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు సావాసాలకు దూరంగా ఉంటూ, తమ బంగారు భవిష్యత్తు కోసం విద్య, ఉపాధి మరియు కుటుంబ బాధ్యతలపై దృష్టిసారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐ స్వప్న, డీఅడిక్షన్ సెంటర్ నిర్వాహకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు




## వరంగల్ అభివృద్ధికి రేవంత్ రెడ్డి కృషి అభినందనీయం: ఎంపీ కడియం కావ్య

**జనగామ జులై 15(డిడి 9వార్త)బ్యూరో**



మామునూరు విమానాశ్రయ సాధనలో కీలక పురోగతి సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి బుధవారం డీసీసీ కార్యాలయంలో పాలాభిషేకం చేశారు. విమానాశ్రయ నిర్మాణాన్ని 2028 జూన్ 2 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ తెలిపారు. కాకతీయ కళా వైభవం ప్రతిబింబించేలా ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ఊతమిచ్చే అవకాశముందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ బిల్లుల పేరుతో గ్రామపంచాయతీలపై భారం వద్దు

- **పెండింగ్ నిధులు విడుదల చేయాలి: కొర్ర స్వరూప రాజేందర్ నాయక్**

**జనగామ జులై 15(డిడి 9వార్త)బ్యూరో**

గ్రామపంచాయతీలకు పెండింగ్ నిధులు విడుదల చేయకుండా విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఆదేశించడం సరికాదని కుసుంబాయి తండా సర్పంచ్, రఘునాథపల్లి మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ అన్నారు. 16వ ఆర్థిక సంఘం నిధుల విడుదలను విద్యుత్ బిల్లుల చెల్లింపుతో ముడిపెట్టడాన్ని ప్రభుత్వం పునఃసమీక్షించాలని కోరారు. పెండింగ్ విద్యుత్ బిల్లులను మాఫీ చేయడం లేదా ప్రత్యేక నిధులు కేటాయించి భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలను బలహీనపరిచే నిర్ణయాలు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ఉద్యమానికి సిద్ధమవుతారని హెచ్చరించారు.




# విజయవంతమైన ఉచిత ఆరోగ్య శిబిరం



- **బండి రమేష్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం**
- **వందలాది మందికి ఉచిత వైద్య సేవలు**
- **క్షేత్ర మెడికేర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు**
- **వైద్య బృందం సేవలు అభినందనీయం**
- **ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు**
- **కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు**
- **ప్రజా సేవే మా లక్ష్యం**
- **ప్రజల ఆదరణతో ఘన విజయం సాధించిన ఆరోగ్య శిబిరం**
- **సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**
- **కాంగ్రెస్ పార్టీ 249వ డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున**








**కూకట్ పల్లి,జూలై 15,(డిడి9 వార్త):**

కూకట్‌పల్లి 249వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి నాగార్జున ఆధ్వర్యంలో, శ్రీ బండి రమేష్ అన్న జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ సేవా కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, వందలాది మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్య సేవలను వినియోగించుకున్నారు.

ఈ సందర్భంగా కావేటి నాగార్జున మాట్లాడుతూ, ఈ ఆరోగ్య శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి తమ ఆశీస్సులు, ప్రోత్సాహాన్ని అందించిన తెలంగాణ శాసనసభ ఉపసభాపతి, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామ్ చంద్ర నాయక్, కమ్మ సంఘం ఉపాధ్యక్షులు పర్చూరి మురళీకృష్ణ, ప్రముఖ సామాజికవేత్త జి.వి.ఆర్. గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అలాగే ఈ ఆరోగ్య శిబిరాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన క్షేత్ర మెడికేర్ వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి అంకితభావం, నిస్వార్థ సేవ, వైద్య నైపుణ్యం, ప్రజల పట్ల చూపిన శ్రద్ధ వల్లే ఈ కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు. వారి సహకారం లేకుండా ఈ సేవా కార్యక్రమం సాధ్యమయ్యేది కాదని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణలో సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బండి రమేష్ అభిమానులు, స్థానిక ప్రజలకు కూడా ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారం తమకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. చివరగా, ప్రజా సేవే తమ లక్ష్యమని, సమాజ ఆరోగ్యం, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేస్తుందని కావేటి నాగార్జున పేర్కొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు,రైతులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినరేవంత్ రెడ్డి పై ఎఫ్ ఐ ఆర్,నమోదు చేయాలి.

- **మాజీ శాసన సభ్యులు కోరుకంటి చందర్ 1టౌన్ గోదావరిఖని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..**
- **చట్టం ముందు అందరూ సమానమే...**
- **నిష్పక్షపాత దర్యాప్తు జరపాలని కేసు నమోదు చేయాలని కోరుకంటి చందర్ డిమాండ్..**

**గోదావరిఖని;జూలై 15:**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల రాజకీయ ప్రత్యర్థులు,రైతులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా, ఆత్మహత్యలకు ఉసిగొల్పేలా ఉన్నాయని ఆరోపిస్తూ రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరుకంటి చందర్ పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్ ), 2023లోని సంబంధిత సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని ఆయన ఫిర్యాదులో కోరారు.ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ, జూలై 11న హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులపై మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు రాజకీయ విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి బాధ్యతాయుత వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమాజానికి సరైన సంకేతం కాదని కోరుకంటి చందర్ అభిప్రాయపడ్డారు. రాజకీయ ప్రత్యర్థులపై హింసాత్మక వ్యాఖ్యలు చేయడం, వారి ప్రాణాలకు ముప్పు కలిగేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక ఇబ్బందులు, పంటల సమస్యలతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో ఉద్రిక్త పరిస్థితులను సృష్టించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఫిర్యాదులో భారతీయ న్యాయ సంహిత (BNS), 2023లోని పలు నిబంధనలను ప్రస్తావిస్తూ, క్రిమినల్ బెదిరింపులు, ఆత్మహత్యకు ప్రేరేపించడం, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరించడం వంటి అంశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.




ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై పోలీసులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా చట్టబద్ధంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. విద్వేషపూరిత ప్రసంగాల విషయంలో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను కూడా ఫిర్యాదులో ప్రస్తావించినట్లు తెలిపారు. కాగ్నిజబుల్ నేరానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పోలీసుల చట్టబద్ధమైన బాధ్యత అని, ద్వేషపూరిత ప్రసంగాల విషయంలో అవసరమైతే పోలీసులు స్వయంగా కూడా చర్యలు ప్రారంభించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమేనని, ముఖ్యమంత్రి సహా ఏ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తికీ చట్టం నుంచి మినహాయింపు ఉండదని కోరుకంటి చందర్ పేర్కొన్నారు. అందువల్ల ఫిర్యాదులోని ఆరోపణలను సమగ్రంగా పరిశీలించి, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి, చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అదే విధంగా ఫిర్యాదులో ప్రస్తావించిన రాజకీయ నాయకులు, వారి కుటుంబ సభ్యులు, రైతుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన రక్షణ చర్యలు కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు మిర్యాల రాజిరెడ్డి.చెల్కల పల్లి శ్రీనివాస్. బొడ్డుపెల్లి శ్రీనివాస్.దొమ్మేటి వాసు.కిరణ్ జీ.చింటూ.బుర్రి వెంకటేష్.కోడి రామకృష్ణ. భానుప్రసాద్.కనుక రాజ్.బచ్చలి రాములు.. పాల్గొన్నారు.

# సిపిఎస్ ను వెంటనే రద్దు చేయాలి

- **ముంజల బిక్షపతి గౌడ్**

**డీ డీ 9 వార్త ములుగు**

ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన ఉపాధ్యాయుల దీక్ష లో పాల్గొని మాట్లాడుతున్న ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సిపిఎస్ ను రద్దు చేయాలని ఉపాధ్యాయుల ధర్నాలో ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ముంజాల డిమాండ్ చేశారు పిఆర్సి పెండింగ్ డి ఏ లను వెంటనే ప్రకటించాలని ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ఉపాధ్యాయుల ధర్నా లో ముంజాల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ముంజల అన్నారు మూతపడిన పాఠశాలను తెరిపించాలని ఆయన అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉన్న పాఠశాలను మూసి వేస్తున్నారని ముంజల ఆవేదన వ్యక్తం చేశారు 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని కస్తూర్బా మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ముంజల బిక్షపతి గౌడ్ ఉపాధ్యాయుల దీక్షలో పాల్గొని మాట్లాడుతూ ఆయన డిమాండ్ చేశారు




This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500201. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.